
జలదిగ్బంధంలో గ్రామదేవతలు..

## నెలరోజులుకు పైగా నీటిలోనే ఆలయాలు



16లో

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 29 అక్టోబర్ 2025 | 16 పేజీలు




# దండకారణ్యంలో అలజడి

మావోయిస్టు పార్టీ ఇద్దరు అగ్రనేతలు చంద్రన్న, ప్రకాష్‌లు డిజిపి సమక్షంలో లొంగుబాటు.. పార్టీలో ఏం జరుగుతుంది..? సర్వత్ర చర్చ..

2లో





జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఎంకి పెళ్ళి.. సుబ్బి చావుకు వచ్చినట్లు ఆపరేషన్ కగార్ 2024 నుండి కేంద్ర భద్రత బలగాలు దండ కారణ్యాన్ని నలుదిక్కుల జల్లెడ పడుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్న మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ నేతలతో పాటు సాధారణ దళ సభ్యుల వరకు దండకారణ్యంలో ఊపిరి పీల్చుకోలేక పోతున్న పరిస్థితులు దాపరించడంతో మావోయిస్టు పార్టీలో అంతర్గత చర్చల్లో ఏర్పడ్డ విబేదాలు రెండు వర్గాలుగా విడిపోవడంతో ఆరు మాసాల కాలంలో మావోయిస్టు పార్టీకి చేతికందనన్నంత నష్టం ఇప్పటికే జరిగి పోయింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి అలియాస్ దేవోజిని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియామకం చేయడంతో అంతర్గ త విబేదాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయి. కొద్ది రోజుల క్రితం మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనుదాదా, తక్కల్లపల్లి వాసుదే వారావు అలియాస్ ఆశన్నలు పెద్ద సంఖ్యలో వారి అనుచర ఘనంతో అటు మహారాష్ట్ర, ఇటు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ప్రభుత్వాల ముందు లొంగిపోవడంతో ఒక్కసారిగా దండకారణ్యంలో అలజడి మొదలైంది.

## మొంథా.. ముప్పు!

ఆకాశమంతా మేఘావృతం

అప్రమత్తమైనా అధికార యంత్రాంగం

కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కుప్పలపై కవర్లు

ఇప్పటికే రైతులను అప్రమత్తం చేసిన అధికారులు

వరికోతలను నిలిపివేసిన రైతులు

కేంద్రాల వద్ద రైతుల ఆందోళన

2లో

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: అగ్నేయ బంగాళఖాతలంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా ఏర్పడి తీవ్ర వాయు గుండగా బలపడ నున్నది. బుధవారం తెల్లవారుజామున తీరం దాటి పొరుగు రాష్ట్రమైనా ఆంధ్రప్రదేశ్లోకి చొరబడే నేపథ్యంలో తెలంగాణలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అధికార యంత్రాంగా ఆప్రత్తమైంది.





2లో

మెట్‌పల్లిలో సమీకృతం..

# ఆలస్యం..!!

సమీకృత మార్కెట్ నిర్మాణ పనుల్లో జాప్యం

నిలిచిపోయిన మార్కెట్ పనులు

నిధుల లేమితో కాంట్రాక్టర్ అలసత్వం

దృష్టి సారించని అధికారులు..!

జిల్లా కలెక్టర్ దృష్టి సారిస్తే వేగవంతం.!

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త

పట్టణ ప్రాంతాల్లో కూరగాయలు, మాంసం ఒకేచోట విక్రయించేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అప్పటి ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో సమీ కృత మార్కెట్ల నిర్మాణానికి రూ.26.5 కోట్లు నిధులు మంజూరు చేశారు. ఇందులో భాగంగా మెట్ పల్లి పట్టణంలో సమీకృత మార్కెట్ నిర్మాణానికి రూ. 6.5 కోట్లు కేటాయించారు.

## కొనుగోలు కేంద్రాల ధాన్యం ఎప్పటికప్పుడు తీసుకోవాలి

హమాలీల కొరత లేకుండా చూసుకోవాలి

బ్యాంకు గ్యారంటీలు అందించాలి

గడువులోగా సీఎంఆర్ ఇవ్వాలి

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్

మిల్లర్లు, అధికారులతో సమీక్ష సమావేశం

2లో



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలను ట్యాగ్ చేసిన మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తీసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం, పత్తి, మొక్కజొన్న తదితర పంట ఉత్పత్తుల కొనుగోలు ఇతర అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లు, జిన్నింగ్ మిల్లర్లు వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆడిటోరియంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ట్యాగ్ చేసిన మిల్లర్లు రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కావాల్సిన హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని, ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

# మెట్‌పల్లిలో సమీకృతం.. ఆలస్యం..!!

**మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :** పట్టణ ప్రాంతాల్లో కూరగాయలు, మాంసం ఒకేచోట విక్రయించేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అప్పటి ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో సమీకృత మార్కెట్ల నిర్మాణానికి రూ. 26.5 కోట్లు నిధులు మంజూరు చేశారు. ఇందులో భాగంగా మెట్ పల్లి పట్టణం లో సమీకృత మార్కెట్ నిర్మాణానికి రూ. 6.5 కోట్లు కేటాయించారు. సమీకృత నిర్మాణ స్థలం విషయంలో అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత ఖాది బోర్డు చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, తాజా మాజీ మున్సిపల్ పాలకవర్గం చొరవ తో 2021 జూన్ లో మెట్ పల్లి పట్టణం వెల్లుల్ల రోడ్ లోనీ ఖాదీ ప్రతిష్టాన్ కు చెందిన స్థలాన్ని మార్కెట్ నిర్మాణానికి 99 సంవత్సరాలకు లీజు అగ్రిమెంట్ ద్వారా అప్పటి మంత్రి కేటీఆర్ , స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో కలిసి శంకుస్థాపన చేశారు. కొంతవరకు పనులను పూర్తి చేసిన కాంట్రాక్టర్... బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే... కొన్ని నెలలుగా ఎక్కడి పనులు అక్కడే అన్నట్లుగా మధ్యలోనే నిలిపివేశాడు. ఇప్పటికే పూర్తయి సమీకృత మార్కెట్ వినియోగంలోకి రావాలి కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంట్రాక్టర్‌కు నిధుల విడుదల జాప్యం వల్ల సమీకృత మార్కెట్ అసంపూర్తిగా నిర్మాణం జరుగుతోంది.! సకాలంలో బిల్లులు మంజూ రు కాకపోవడంతో కాంట్రాక్టర్ సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని మధ్యలోనే ఆపి వేశాడు. ప్రస్తుత పాలకుల అలసత్వం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిర్మాణమైన సమీకృత మార్కెట్ బూతు బంగ్లా లాగా మారి పోయింది.! బిచ్చగాళ్లకు, అసాంఘిక శక్తులకు, పోకిరిలకు, తాగు బోతులకు అడ్డాగా మారిపోయింది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం లో ఉన్న సమీకృత మార్కెట్ లో మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయి బహిరంగ మలమూత్ర విసర్జన కేంద్రాలుగా మారిపోయింది.!!

### వాహనదారులకు ఇబ్బందిగా మారిన వెల్లుల్ల రోడ్డు

మెట్ పల్లి పట్టణం వెల్లుల్ల రోడ్డు వ్యాపార వాణిజ్య దుకాణాలతో అత్యంత రద్దీగా తయారైంది. దీనికి తోడు ప్రతి మంగళవారం వారసంత వెల్లుల్ల రోడ్డులో నిర్వహిస్తున్నారు. ఇదే రోడ్డు మార్గం ద్వారా వెల్లుల్ల గ్రామం లో మెట్ పల్లి పట్టణానికి అత్యంత సమీపంలో ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన ఎల్లమ్మ దేవాలయం ఉంది. ఎల్లమ్మ దేవాలయం కు ప్రతి మంగళవారం వేలాది సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ప్రతి మంగళవారం వారసంత అలాగే ఎల్లమ్మ దేవాలయం వెళ్లే భక్తుల వాహనాలతో రద్దీ కారణం

### సమీకృత మార్కెట్ నిర్మాణ పనుల్లో జాప్యం
### నిలిచిపోయిన మార్కెట్ పనులు
### నిధుల లేమితో కాంట్రాక్టర్ అలసత్వం
### దృష్టి సారించని పాలకులు, అధికారులు.!
### జిల్లా కలెక్టర్ దృష్టి సారిస్తే వేగవంతం.!

గా ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని అన్ని ఒకే చోట అన్ని వసతులు ఉండేలా సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తయితే వెల్లుల్ల రోడ్డు ఇరువైపులా కూరగాయలు అమ్మే దుకాణదారులు సమీకృత మార్కెట్లోకి తరలించవచ్చు. తద్వారా వాహనాల రద్దీ ప్రయాణికుల ఇక్కట్లు తీరిపోతా యి. గత ప్రభుత్వం సమీకృత మార్కెట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి నాలుగు సంవత్సరాలుగా నిర్మాణ దశలోనే ఉంది. అలాగే ఈ రోడ్డు గుండా వెళ్లే వెల్లుల్ల, బండలింగాపూర్, జగ్గాసాగర్, రామ లచ్చక్కపేట్, ఆత్మనగర్, ఆత్మకూర్ అలాగే నిజామాబాద్ జిల్లా భీంగల్ కు ప్రతిరోజు ఆర్టిసి బస్సులు ప్రైవేట్ వాహనాలు వందలాది సంఖ్యలో వెళుతుంటాయి. సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తయితే రోడ్డు ఇరువైపులా ఉన్న కూరగాయల దుకాణ దారులను సమీకృత మార్కెట్ కు తరలిస్తే వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బందులు తీరుతాయి.

### మంత్రులు ఉత్తమ్, తుమ్మలకు విన్నవించిన ఫలితం శూన్యం.!

డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే కోరుట్లాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి జగిత్యాల జిల్లా ఇన్చార్జిగా కొనసాగినప్పుడు పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని విన్నవించినా గానీ ఫలితం శూన్యం. ప్రస్తుత జగిత్యాల జిల్లా ఇన్చార్జి మంత్రిగా కొనసాగు తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావును అలాగే అప్పటి ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ ను కూడా ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు **ప్రభాతవార్త** తో తెలిపారు.

### నిధులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభం

సమీకృత మార్కెట్ నిర్మాణానికి నిధులు జాప్యంతోనే ఆగిపోయినట్లు మున్సి పల్ డిఈ నాగేశ్వరరావు **ప్రభాతవార్త**తో తెలిపారు. కాంట్రాక్టర్‌కు బిల్లుల మంజూరులో జాప్యం కారణంగా ఆగిపోయిందన్నారు. నిధులు విడుదల అయిన వెంటనే కాంట్రాక్టర్ నిర్మాణ పనులు ప్రారంభిస్తాడని తెలిపారు.

**నాగేశ్వరరావు, మున్సిపల్ డిఈ**

# దండకారణ్యంలో అలజడి

### మావోయిస్టు పార్టీ ఇద్దరు అగ్రనేతలు చంద్రన్న, ప్రకాష్‌లు డిజిపి సమక్షంలో లొంగుబాటు.. పార్టీలో ఏం జరుగుతుంది.. ? సర్వత్ర చర్చ..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ఎంకి పెళ్ళి.. సుబ్బి చావుకు వచ్చినట్లు ఆపరేషన్ కగార్ 2024 నుండి కేంద్ర భద్రత బలగాలు దండ కారణ్యాన్ని నలుదిక్కుల జల్లెడ పడుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్న మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ నేతలతో పాటు సాదారణ దళ సభ్యుల వరకు దండకారణ్యంలో ఊపిరి పీల్చుకోలేకపోతున్న పరిస్థితులు దాపరిం చడంతో మావోయిస్టు పార్టీలో అంతర్గత చర్చల్లో ఏర్పడ్డ విబేదాలు రెండు వర్గాలుగా విడిపోవడంతో ఆరు మాసాల కాలంలో మావోయిస్టు పార్టీకి చేతికందన్నంత నష్టం ఇప్పటికే జరిగిపోయింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి అలియాస్ దేవోజిని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియామకం చేయడంతో అంతర్గత విబేదాలు ఒక్కసారిగా రోడ్డున పడ్డాయి. కొద్ది రోజుల క్రితం మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనుదాదా, తక్కల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్నలు పెద్ద సంఖ్యలో వారి అనుచర ఘనంతో అటు మహారాష్ట్ర, ఇటు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ప్రభుత్వాల ముందు లొంగిపోవడంతో ఒక్కసారిగా దండకారణ్యంలో అలజడి మొదలైంది. ఇదే కోవలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆక్టోబర్ 21న మావోయిస్టు జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న, సికాస ఆగ్రనేత, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడైన బండి ప్రకాష్‌లు తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు.

చంద్రన్న కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని పెద్దపల్లి, జూల్లపల్లి మండలం వడకపూర్ గ్రామానికి చెందిన పుల్లూరి ప్రసాద్‌రావు, అలియాస్ చంద్రన్న గత 45 సంవత్సరాలుగా నాటి పీపుల్స్ వార్ పార్టీ నేటికి మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీ అగ్రనేతగా కొనసాగుతున్నాడు. 1980 ప్రాంతంలో ఇంటర్మీడియట్ చదువుతుండగా రాడికల్ స్టూడెంట్ యూనియన్‌లో సభ్యునిగా కార్యకలాపాలు నిర్వహించి, పీపుల్స్ వార్‌లో అప్పటి ఆర్గనైజర్‌గా వ్యవహరించిన దగ్గు రాజలింగుతో చంద్రన్నకు పరిచయం ఏర్పడింది. అనంతరం మల్లోజుల కోటేశ్వర్‌రావు అలియాస్ కిషన్‌జీకి కొరియర్‌గా పనిచేస్తు, హైద్రాబాద్, కరీంనగర్ ప్రాంతాల్లో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు కొనసాగించాడు. 1980 ప్రాంతంలో జూలై మాసంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్ల భూపాలపట్నంలో కిషన్‌జీని పోలీసులు అరెస్టు చేసి, జగ్దల్‌పూర్ జైలులో సంవత్సర కాలం శిక్ష అనుభవించాడు. సంవత్సరం తర్వాత 1981లో పీపుల్స్ వార్ ఆవిర్బావం తర్వాత సిర్పూర్ ఏరియా కమాండర్‌గా చంద్రన్న బాధ్యతలు చేపట్టినట్లు తెలుస్తుంది. అంచలంచెలుగా ఎదిగిన చంద్రన్న 2008లో పూర్తి స్థాయిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా చేరారు. 2021జూన్‌లో తెలంగాణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన యాప నారయణ అలియాస్ హరిభూషణ్ మృతి చెందడంతో ఆయన బాధ్యతలను చంద్రన్న చేపట్టాడు. 2024 డిసెంబర్‌లో తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కమిటీ బాధ్యతలు బడే దామోదర్, అలియాస్ చొక్కారావుకు అప్పగించిన తర్వాత చంద్రన్న కేంద్ర కమిటీలో సభ్యునిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుండి కొనసాగుతూ వస్తున్న చంద్రన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు జనజీవన స్రవంతిలో కలుస్తున్నట్లు ఆయన డిజెపి ముందు లొంగిపోయారు. ఆయన మీద ఉన్న రివార్డును ప్రభుత్వం ఆయనకు అందజేసారు.

బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి కార్మిక కుటుంబంలో పుట్టిన ప్రకాష్. సిపిఐ మావోయిస్టు పార్టీలో గత 42సంవత్సరాలుగా వివిధ స్థాయిల్లో అంచలంచెలుగా పార్టీలో ఎదిగిన ప్రకాష్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యునిగా కొనసాగు తున్నాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు సిపిఐ మావోయిస్టు పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలస్తున్నట్లు డిజిపి శివదర్ సమక్షంలో ప్రకటించారు. 1982–84 మధ్య కాలంలో గోటు ద విలేజెస్ రాడికల్ యూనియన్ సభ్యునిగా ఆయన పొరాడి అనంతరం మావోయిస్టు పార్టీకి అనుబంధ సంస్థ అయిన సింగరేణి కార్మిక సంఘం సికాస నేతగా కోల్‌బెల్ట్ ఏరియాలో అనేక ఉద్యమాలు చేసారు. 1990లో మావోయిస్టు పార్టీలో అప్పటి పీపుల్స్ వార్‌లో పనిచేస్తున్న హేమదుర్గఅనే సహ కామ్రెడ్‌ను ఆయన వివాహం చేసుకున్నాడు. హేమదుర్గ ఆరుమాసాల క్రితం అజ్ఞాత జీవనం వీడి కరీంనగర్ పోలీసుల ముందు లొంగిపోయారు. ప్రకాష్‌పై పలు రాష్ట్రాలలో అనేక కేసులు ఉన్నాయి.

### మావోయిస్టు ఛీఫ్ అతడే.. తిప్పిరి తిరుపతి

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి ఇంతకాలంగా ఎవరన్నది మంగళవారం తెలిపోయింది. తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ ముందు లొంగి పోయిన కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న, రాష్ట్ర నాయకుడు బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్‌లు కేంద్ర కమిటీ మావో యిస్టు కార్యదర్శి తిప్పిరి తిరుపతి నియామకం అయినట్లు వారు వెల్లడిం చారు. మావోయిస్టు పార్టీలో అంతర్గత చీలికలు నిజమేనని, వారివురు స్పష్టం చేసారు. చీలిన వర్గాలది ఎవరి సిద్దాంతం వారిదేనని వారు పేర్కొన్నారు. కానీ, మావోయిస్టు పార్టీ సిద్దాంతం ఓడిపోలేదన్నారు. ప్రస్తుత పరిస్థితులు అనారోగ్య కారణాల వల్లనే తాము జనజీవన స్రవంతిలో కలుస్తున్నట్లు వారు వెల్లడించారు. తాము ఇప్పటికి కేంద్ర కమిటీ నాయకుడిగా నియామకమైన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీకే తమ మద్దతు ఇస్తామని లొంగిపోయిన ఇరువురు నేతలు వెల్లడించారు. మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సోను, తక్కల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్నలను తాము విబేదిస్తున్నట్లు ప్రసాద్‌రావు, ప్రకాష్‌లు డిజిపి ముందు వెల్లడించారు. ఏదిఏమైనప్పటికి దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ వల్ల లంకను ఆంజనేయుడు తన తోక నిప్పటించినట్లు కగార్‌ను మొదలుపెట్టడంతో దండకారణ్యం నిప్పుల కుంపటిగా మారిపోయింది. ఇంక ఏం జరుగుతుందోనన్న ఆలోచనలతో ప్రజలు సర్వత్ర చర్చించుకుంటున్నారు.



# కొనుగోలు కేంద్రాల ధాన్యం ఎప్పటికప్పుడు తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

బ్యాంకు గ్యారంటీ, అగ్రిమెంట్లు రెండు రోజుల్లోగా అందజేయాలని సూచించారు. 2024 25 ఖరీఫ్, యాసంగి సీజన్ సంబంధించిన సీఎంఆర్ గడువులోగా అందించాలని ఆదేశించారు. మిల్లులోని గన్ని సంచులను ఆయా కొనుగోలు కేంద్రాలకు వెంటనే తరలించాలని సూచిం చారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని, వాటిని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకు రావా లని పేర్కొన్నారు. రైస్ మిల్లర్ల ఇబ్బందులను పౌరసరఫరాల శాఖ దృష్టికి తీసుకెళ్తామని పరిష్కరించిన కృషి చేస్తామని స్పష్టం చేశారు. జిన్నింగ్ మిల్లులో వసతులు కల్పించాలిజిల్లాలోని ఐదు సీసీఐ కొనుగోలు కేంద్రా లైన జినింగ్ మిల్లుల వద్ద పత్తి రైతులకు కనీస వసతులు కల్పిం చాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద మద్దతు ధర, కపాస్ కిసాన్ అప్లికేషన్లో స్లాట్ బుకింగ్ తదితర అంశాలు తెలిపేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తూనికలు కొలతలు శాఖ వారి ఆమోదించిన కాంటాలను వినియోగించాలని, అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు పొందాలని ఆదేశించారు. జిల్లాలోని 29 వేల మంది రైతు లు కపాస్ కిసాన్ లో వివరాలు నమోదు చేసుకున్నారని సీసీఐ అధికా రులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో మొక్కజొన్న కొను గోలు కేంద్రాలు రెండు ఏర్పాటు చేశామని ఆయా ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, డీఏఓ అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, మార్కెఫేడ్ అధికారి హబీబ్, సీసీఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా.. ముప్పు!

### *ఆకాశమంతా మేఘావృతం*
### *అప్రమత్తమైనా అధికార యంత్రాంగం*
### *కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కుప్పులపై కవర్లు*
### *తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉందన్న వాతవారణశాఖ*
### *ఇప్పటికే రైతులను అప్రమత్తం చేసిన అధికారులు*
### *వరికోతలను నిలిపివేసిన రైతులు*
### *కేంద్రాల వద్ద రైతుల ఆందోళన*

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** అగ్నేయ బంగాళఖాతలంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా ఏర్పడి తీవ్ర వాయుగుండగా బలపడ నున్నది. బుధవారం తెల్లవారుజామున తీరం దాటి పొరుగు రాష్ట్రమైనా ఆంధ్రప్రదేశ్లోకి చొరబడే నేఫథ్యంలో తెలంగాణలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అధికార యంత్రాంగా అప్రత్తమైంది. తుఫాన్ తెలంగాణలోకి ప్రవేశిస్తే, తీసుకోవా ల్సిన చర్యలతో పాటుగా రైతులను అలర్ట్ చేసింది. ఇప్పటికే వరి కోతల ను నిలిపివేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి కుప్పుల పై కవర్లు కప్పడంతో పాటు తుఫాన్. దాటికి వరి ధాన్యంకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఆకాశంలో మేఘావృతం కావడం, చిన్నపాటి జల్లులతో పాటు చల్లని గాలులు వీయడంతో రైతుల్లో గుబులు మొదలైంది. రెండు రోజుల పాటు తుఫాన్ ప్రభావం ఉండడంతో రైతులు, ప్రజలు అప్రవతమత్తంగా ఉండాలని అధికారులు చెబుతున్నారు. కోనరావుపేట మండలంలో ఇప్పటికే వరి కోతలు పారంకై, వరి ధాన్యం కేంద్రాల్లోకి తరలించారు. తుఫాన్ ప్రభావతంతో ముందస్తుగా కోతులను రైతులు నిలిపివేశారు. కానీ మండలంలో ఐకేపీ, సింగిల్విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభించినప్పటికి, తూకం వేయడం నిలిపివేయడంతో కేంద్రాల్లో ధాన్యం రాశులు పెరుకుపోయాయి. తుఫాన్తో తమ ధాన్యం కొట్టుకుపోతుందనే భయంతో రైతులు కేంద్రాల వద్దనే పడిగాపులు పడుతున్నారు. కేంద్రాలకు తీసుకవచ్చిన వరి ధాన్యంకు తడవకుండా టార్పలిన్ కవర్లు ఏర్పాటు చేయాల్సిన నిర్వహకులు నిర్లక్ష్యం వహించడంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. ఇంటి నుంచి కవర్లు తీసుకోని వచ్చి. ధాన్యం కుప్పుల పై కప్పుతున్నారు. టర్బలిన్ కవర్లు అయితేనే వాన తీవ్రత నుంచి కాపాడుతాయని రైతులు వాపోతున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అధికారులు ధాన్యంను కంటాకు తరలిస్తే, ఈ తిప్పలు తమకు తప్పేవి అని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా రెండు రోజుల పాటు తెలంగాణ ప్రాంత రైతులకు మొంథా తుఫాన్ ముప్పు పొంచి ఉన్నది.

# 100 కోట్ల ఆస్తి అక్రమంగా కబ్జా

### యాజమాన్య హక్కులు లేకుండా నే వినియోగం

### మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



యాజమాన్య హక్కులు లేకుండానే 100 కోట్ల ఆస్తిని కబ్జా చేసి ,వినియోగించు కుంటున్నారని ఇట్టి విషయంలో ముఖ్యమంత్రి కి లేక రాస్తున్నట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల పట్టణంలో యా వర్ రోడ్డు విస్తరణ ప్రధానం1994 లో మాస్టర్ ప్లాన్ అమలుకోసం రోడ్డు 60 ఫీట్లు వరకు ఆమోదం పొందామన్నారుసహజంగా భూసేకరణ చేస్తే నిజమైన యాజమాన్య హక్కులు ఉంటే, పరిహారం చెల్లించాలి అన్నారురోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారిని బుజ్జగించి, ఒప్పించి, మెప్పించి 60 ఫీట్ల వరకు విస్తరించినం.టవర్ రోడ్డు సైతం విస్తరించినం అన్నారు100 ఫీట్ల రోడ్డు విస్తరణ కోసం మునిసిపల్ లో ప్రతిపాదనలు చేసినా అప్పటి ప్రభుత్వ పాలనలో అమలుకు నోచుకోలేదు. అనంతరం మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందింది.న్యూ బస్టాండ్ వద్ద 1952 ప్రాంతంలో పెట్రోల్, డీజిల్, దుకాణం లేకపోవడం తో ప్రజా అవసరాల కోసం దారం వీర మల్లయ్య కు 20 గుంటల భూమిని మున్సిపల్ కేటాయించింది.కేవలం పెట్రోల్, డీజిల్, కిరోసిన్ ఔట్లెట్ ఏర్పాటు చేయడం కోసం కేటాయించారు.పెట్రోల్ బంక్ కేవలం 4 గంటలు మాత్రమే ఉపయోగిస్తున్నారు.1952 లో మున్సిపల్ 20 గుంటలుపెట్రోల్ డీసెల్ కిరోసిన్ పంపు ఏర్పాటు కోసం కి బాల రు.2,000 విలువతో కేటాయించింది.భూమికి సంబంధించిన పత్రాలు సమర్పించాలని మున్సిపల్ కోరినా, దారం వీరమల్లయ్య జీవిత కాలంలో ఎటువంటి ఆధార పత్రాలు సమర్పించలేదు. కిబాల 1975 వరకు మున్సిపాలిటీకి సమర్పించలేకపోయారు.దారం వీరమల్లయ్య మరణంనంతరం వారి వారసులు కిబాలా ను తెర పైకి తీసుకు వచ్చారు.కిబాల 1952 లో కేటాయించినట్లు పేర్కొన గా, 1958 లో పత్రం తయారీ అయినట్లు తేలింది.మున్సిపాలిటీ నోటీసులు జారీ చేయటంతో ఆక్రమణదారులు కోర్టును ఆశ్రయించడం జరిగింది అక్రమనదారులు ఇంజెక్షన్ కోసం వెళ్ళారు కానీ ఏనాడు యాజమాన్య హక్కుటైటిల్ కోసం కోర్టులను ఆశ్రయించలేదు.దారం వీర మల్లయ్య వారసులకు కోర్టులు ఎక్కడ కూడా యాజమాన్య హక్కులు నిర్ధారించలేదు.2004 లో మున్సిపల్ ఆస్తులు రక్షి ంచాలి..అక్రమ దారులను తొలగించాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ దుర్గయ్య ఎం ఎ భారీ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి ్మ పిప్పరి అనిత పుప్పాల అశోక్ గాజుల రాజేందర్ గంగాధర్, హనుమాన్ల జయశ్రీ చాంద్ పాషా శ్రీనివాసరెడ్డి దేవేందర్ రెడ్డి మైపాల్ స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల సైకిల్ ర్యాలీ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం మండలం కేంద్రం లో ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైకిల్ యాత్ర కు ముఖ్యతిదిగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఏసీపి గజ్జి కృష్ణ, గోదావరిఖని ఏసీపి రమేష్ ఈ సైకిల్ యాత్రకు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమై, ప్రధాన వీధుల గుండా సాగుతూ బేగంపేట చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మానియామని, ప్రతి ఒక్కరు వారి సేవలను స్మరించుకోవాలని అన్నారు. పోలీస్ అమరవీరులు దేశానికి చేసిన త్యాగాల గురించి ప్రజలందరికీ తెలియాలని ఉద్దేశంతోనే ఈ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, జూలపల్ల,ఎలిగేడు పోత్కపల్లి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందివిద్యర్తి, విద్యార్థులు, యువకులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కట్ట లింగంపేట వద్ద రోడ్డు ప్రమాదం

### -పదిమందికి గాయాలు

### -108 అంబులెన్సులో ఆసుపత్రికి తరలింపు





**చందుర్తి అక్టోబర్ 28 ప్రభాతవార్త :**

యాదాద్రి జిల్లాలోని స్వర్ణగిరివెంకటేశ్వర స్వామిని, లక్ష్మీనర్సింహస్వామిలను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో చందుర్తి మండలం మల్యాల కట్టలింగంపేట గ్రామాల మధ్య కారు, ఆటో(టాటాఏసీ) ప్యాసింజర్ ఆటోలు మంగళవారం తెల్లవారుజామున (రాత్రి 2గంటల ప్రాంతంలోఎదురెదురుగా ఢీ కొట్టుకున్నాయి. ఈ సంఘటనలో ఆటోడ్రైవర్ రాజుకు కాలు విరిగి, వృద్ధురాలు లక్ష్మీనర్సవ్వ తలకుతీవ్ర గాయలయ్యాయి. .మరో 14 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్లితే ...రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఇందిరచౌక్ ప్రాంతానికి చెందిన మూడు కుటుంబాలకు చెందిన 15 మందిఆటోను అద్దెకు తీసుకుని సోమవారం తెల్లవారు జామునయాదాద్రిలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయం,యాదిద్రి జిల్లా భువనగిరిలోని స్వర్ణగిరి శ్రీవెంకటేశ్వరస్వామిల దర్శనాలకు వెళ్లారు. స్వామి వారి దర్శించుకుని సోమవారం రాత్రి తిరుగు ప్రయాణం చేపట్టారు. చందుర్తిమండలం మల్యాల కట్టలింగంపేట గ్రామాల మధ్య రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన కారు, రుద్రంగి వైపు వెళ్లుతున్న ఆటోలు ఎదురెదురుగా ఢీకొట్టుకున్నాయి. ఈ సంఘటనలో ఆటో డ్రైవర్ కాలు విరగ్గా, వృద్ధురాలు లక్ష్మీనర్సవ్వకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై చందుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## అనారోగ్యంతో మహిళా ఆత్మహత్య

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణానికి చెందిన సిరి పురం వీరలక్ష్మి ్మ గత పది సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రులలో చికిత్స చేపించిన కూడా తగ్గనందున నడవలేని స్థితిలో ఉం డడం వల్ల జీవితంపై విరక్తి చెంది మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంది.ఇంట్లో తలుపులు దర్వాజాలకు ఉపయోగించే రంగులను కడు గుటకు గాను ఇంట్లో తెచ్చి పెట్టిన పెట్రోల్ తో తన ఒంటిపై పోసుకొని ఆత్మహత్య చేసుకున్నదనీ పోలీసులు తెలిపారు. ఆమె మరణం పై కుటుంబ సభ్యులకు ఎవరిపై ఏలాంటి అనుమానం లేదని తన కుమారుడు వీర శంకర్ నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## రాత్రి వేళలో కరువైన పర్యవేక్షణ

### -టేకు దుంగల అక్రమ రవాణా

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల పలు రూరల్ గ్రామాల అడవులలో అక్రమంగా టేకు చెట్లు నరుకుతూ జోరుగా కలప అక్రమ రవాణా సాగిస్తున్నారు జగిత్యాల చుట్టుపక్కల గ్రామాలలో రాత్రికి రాత్రే టేకు దుంగలను నరికి అక్రమంగా మట్టిని తరలించే టిప్పర్ల చాటున టేకు దుంగల పై మట్టి కప్పి ఇటు మట్టిని అటు దుంగలను అక్రమ రవాణా చేస్తూ అక్రమార్కులు లక్షలుగడిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదంటూ ఆయా గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా అధికారులు మేల్కొని జోరుగా సాగుతున్న ఈ అక్రమ రవాణాను అరికట్టాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## పురాతన కాలం నాణెలు, వస్తువులు కలిగి ఉన్న, విక్రయించిన చట్టరిత్యా నేరం

### –పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ – 10 పురాతన నాణెలు స్వాధీనం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పురాతన కాలం నాణెలు, వస్తువులు కలిగి ఉన్న, విక్రయించిన, కొన్న చట్టరిత్యా నేరమని, ఒకవేళ ఎవరికైనా పురాతన నాణెలు గాని, వస్తువులు గాని దొరికిన ఎడల వెంటనే పోలీసు వారికి గానీ, సంబంధిత అధికారులకు గాని సమాచారం అందించి వాటిని అప్పగించాలని పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ సూచించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి మాట్లాడారు. ఈ నెల 25న జూలపల్లి మండలం చీమలపేట గ్రామానికి చెందిన తొంటి రాజు తన ఏడు గుంటల ఇంటి స్థలంను బ్లేడ్ ట్రాక్టర్తో చదును చేయించుచుండగా పురాతన కాలానికి చెందిన 10 నాణాలు బయటపడ్డాయని తెలిపారు. అవి ఆ భూమి యజమాని అయిన తొంటి రాజు వద్ద ఉన్నాయని జూలపల్లి ఎస్సైకి ఈ నెల 27న సమాచారం రాగా వెంటనే మండల రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి రెవెన్యూ అధికారులతోపాటు నాణెలను రెవెన్యూ వారు పంచనామా నిర్వహించిన అనంతరం స్వాధీనపరచుకున్నారని తెలిపారు. వాటిని నాణెములను తేలుకుంట గ్రామానికి చెందిన గోల్డ్ స్మిత్ వద్దకు తీసుకువెళ్ళగా అతను వాటిని పరిశీలించి అవి వెండి, రాగి, ఇత్తడి లోహాలతో చేసినవని, వాటిని తూకం వేయగా 111.50 గ్రాముల బరువు ఉన్నాయని తెలిసినట్లు చెప్పారు.

## స్లాట్ బుక్ చేసుకొని పత్తికి మద్దతు ధర పొందాలి

చొప్పదండి ప్రభాతవార్త

రైతులు కిసాన్ కప్పాస్ ద్వారా పత్తి అమ్ముకోవడానికి స్లాట్ బుక్ చేసుకొని పత్తి మద్దతు ధర పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించారు ఈమెరకు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా కిసాన్ కప్పాస్ యాప్ ను వినియోగించే తీరుపై రైతులకు అవగాహన కల్పించారు పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు స్లాట్ బుక్ చేసుకొని సీసీఐకి బుక్ చేసిన తేదీన వెళ్లి పత్తిని అమ్ముకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ ఏఈఓ తాళ్లపల్లి సాయి ప్రసన్న రమ్య జోష్ణ పలువురు రైతులు పాల్గొన్నారు

# మీసేవ కేంద్రాలపై పర్యవేక్షణ కరువు

## ఇష్టానుసారంగా వసూళ్లు..?

### ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి మేమింతే..!

భీమారం, ప్రభాత వార్త




రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సులభతరం చేసి మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం విధితమే. మీసేవ కేంద్రాల్లో ప్రభుత్వం కేటాయించిన డబ్బులను కాకుండా అదనంగా డబ్బులు వసూలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. భీమారం మండల కేంద్రంలోని మీసేవ కేంద్రం అడ్డగోలు వసూళ్లకు అడ్డాగా మారుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భీమారం మండల కేంద్రంలోని ఓ మీ సేవ కేంద్రం నిర్వాహకులు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సేవలు, సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాన్ని ఆశ్రయిస్తున్న ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని, నిర్వాహకులు ఇష్టానుసారంగా డబ్బులు గుంజుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమవాసులకు పాల్పడుతున్న మీసేవ కేంద్రాన్ని రద్దుచేసి ప్రజలకు ప్రభుత్వం కేటాయించిన ధరలకే సేవలను అందే విధంగా చర్యలు తీసుకోవాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వ ధర ఒకటైతే.. వసూళ్ల మరోకటి!ప్రభుత్వం నిర్దేశించిన రుసుము కంటే అనేక రెట్లు అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. ఏ సర్టిఫికెట్ కావాలన్నా, దరఖాస్తు చేసుకోవాలన్నా మీసేవ నిర్వాహకులు చెప్పిందే రేటుగా మారిందని, ప్రజలు చేసేదేమీ లేక అధిక మొత్తంలో చెల్లించక తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు.అధిక ఫీజుల గురించి ప్రశ్నించిన సామాన్య ప్రజలకు నిర్వాహకుల నుంచి ఎదురవుతున్న సమాధానం మరింత ఆందోళన కలిగిస్తోంది. "ఇక్కడ ఇంతే, మీ ఇష్టం ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ ధిక్కార ధోరణి ప్రదర్శించడంపై మండల ప్రజలు మండిపడుతున్నారు. నిరుపేదలు, నిరక్షరాస్యులైన ప్రజల అవసరాలతో ఆడుకుంటున్న ఇలాంటి మీసేవ కేంద్రాలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ సేవలు అందించాల్సిన మీసేవ కేంద్రాలే ప్రజలను దోచుకుంటున్న ఈ పరిస్థితుల్లో, ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు.

## అకాల వర్షాలతో తడిసిన మొక్కజొన్న, వరి ధాన్యం పంటలను కొనుగోలు చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన మొక్కజొన్న, వరి ధాన్యం పంటలను ఎలాంటి ఆంక్షలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని జగిత్యాల జిల్లా బిజెపి కార్యదర్శి



కస్తూరి లక్ష్మీ నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోరుట్లలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా జరిగిన పంటల నష్టాన్ని అధికార యంత్రాంగం వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే జరిపి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగు నష్టపరిహారం అందేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న, వరి ధాన్యం పంటలు అకాల వర్షాల కారణంగా తడిసిపోవడంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసి కృష్ణ, బెక్కం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని కిరాణా దుకాణాలు, ప్లాస్టిక్ ఏజెన్సీలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని రూ.8వేల జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని, వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యుఎం 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హేమంత్, రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## 256 పశువులకు టీకాలు...

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో గాలి కుంటివ్యాధి నివారణ



టీకాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం 256 పశువులకు టీకాలు వేసినట్లు వీణవంక సెక్టార్ పశువైద్యాధికారి డా. శ్రీకాంత్ తెలిపారు. కాగా ఈ కార్యక్రమం నవంబర్ 15 వరకు కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభిలాష్ రెడ్డి, వీఎల్ఓ లు స్వప్న, భాగ్య, గోపాల మిత్రలు బాపురావు, సురేష్, రాజేందర్, శంకర్ లు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త :

మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మంగళవారం మృతి చెందారు. కాగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, మాజీమంత్రి కేటీఆర్ లతో కలిసి సత్యనారాయణ రావు పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. హరీష్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



## జగిత్యాల డిపోలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహ సదస్సు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

అగ్ని ప్రమాదాల నియంత్రణ చర్యలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగా జిల్లాలోని జగిత్యాల బస్ డిపో ఆవరణలో ఫైర్ స్టేషన్ అధికారులు జగిత్యాల డిపోకు వచ్చి ఏదేని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డిపో సిబ్బందికి తర్ఫీదు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ అధికారులు మరియు జగిత్యాల డిపో మేనేజర్ కే కల్పన ఎం.ఎఫ్ కవిత మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు .

# కోరుట్ల వార్త



## పేకాట స్థావరాలపై సీసీఎస్ పోలీసుల దాడి

### పోలీసుల అదుపులో 17 మంది, రూ.29వేల 370 నగదు,12 మొబైల్స్ స్వాధీనం

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని అష్ట లక్ష్మీ ఆలయ సమీపంలో పేకాట ఆడుతున్నారు అన్న సమాచారం మేరకు పేకాట స్థావరం పై సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 10 మందిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి రూ 22వేల 50 నగదు, 5 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం కోరుట్ల పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. మేడిపల్లి లో....మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకోట గ్రామ శివారులో పేకాట స్థావరం పై దాడి చేసి 7 గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 7వేల 320 నగదు,7 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేకాట ఆడినా, నిర్వహణ స్థావరాలు ఏర్పాటు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బాలికల పట్ల జరిగిన అమానుష సంఘటనను ఖండించిన భారత్

### సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

"కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామం లోని జెడ్ పి హెచ్ ఎస్ లో బాలికల పట్ల జరిగిన అమానుష సంఘటనను ఖండించి దోషులను శిక్షించాలని డిమాండ్ చేసిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు" కురిక్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న యాకూబ్ పాషా గత కొంతకాలంగా బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం బాలికలను వేధించడం జరుగుతూ వస్తుంది విషయం తెలిసి ఉపాధ్యాయులు యాకూబ్ పాషా నీ వాసు హెచ్చరించినప్పటికిని తన ప్రవర్తనను మార్చుకోనక అమ్మాయిల వాష్ రూమ్ లో సీక్రెట్ గా కెమెరా అమర్చి వీడియోలు తీసి అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేస్తున్న విషయాన్ని ఖండించడం జరిగింది. ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు తెలియజేయడంలో నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయురాలు కమలను సస్పెండ్ చేయడం కాదు పూర్తిగా విధుల నుంచి తొలగించాలని మిగతా ఉపాధ్యాయ బృందాన్ని కూడా సస్పెండ్ చేయాలని నిందితుడైన యాకూబ్ పాషాను విధులనుంచి తొలగించి ఫోక్సో చట్టం కింద అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు అరవ లక్ష్మి సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ పట్టణ అధ్యక్షులు బొందుకూరు శ్రీనివాస్ కొత్తకొండ బాలన్న నరేందుల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ వేముల దేవరాజం సిరిపురం గంగారాం భాషెట్టి దుబ్బరాజం రాయికల్ రామచంద్రం కె ఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# మెట్‌పల్లిలో సమీకృతం.. ఆలస్యం..

-సమీకృత మార్కెట్ నిర్మాణ పనుల్లో జాప్యం

-నిలిచిపోయిన మార్కెట్ పనులు

-నిధుల లేమితో కాంట్రాక్టర్ అలసత్వం

- దృష్టి సారించని పాలకులు, అధికారులు.!

-జిల్లా కలెక్టర్ దృష్టి సారిస్తే వేగవంతం.!

ప్రభాతవార్త మెట్ పల్లి టౌన్ :









పట్టణ ప్రాంతాల్లో కూరగాయలు, మాంసం ఒకేచోట విక్రయించేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.అప్పటి ఐటీ,మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో సమీకృత మార్కెట్ల నిర్మాణానికి రూ.26.5 కోట్లు నిధులు మంజూరు చేశారు.ఇందులో భాగంగా మెట్ పల్లి పట్టణం లో సమీకృత మార్కెట్ నిర్మాణానికి రూ. 6.5 కోట్లు కేటాయించారు.సమీకృత నిర్మాణ స్థలం విషయంలో అప్పటి ఎమ్మెల్యే,ప్రస్తుత ఖాది బోర్డు చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, తాజా మాజీ మున్సిపల్ పాలకవర్గం చొరవ తో 2021 జూన్ లో మెట్ పల్లి పట్టణం వెల్లుల్ల రోడ్ లోని ఖాదీ ప్రతిష్టాన్ కు చెందిన స్థలాన్ని మార్కెట్ నిర్మాణానికి 99 సంవత్సరాలకు లీజు అగ్రిమెంట్ ద్వారా అప్పటి మంత్రి కేటీఆర్ , స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో కలిసి శంకుస్థాపన చేశారు. కొంతవరకు పనులను పూర్తి చేసిన కాంట్రాక్టర్... బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే... కొన్ని నెలలుగా ఎక్కడి పనులు అక్కడే అన్నట్లుగా మధ్యలోనే నిలిపివేశాడు. ఇప్పటికే పూర్తయి సమీకృత మార్కెట్ వినియోగంలోకి రావాలి కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంట్రాక్టర్ కు నిధుల విడుదల జాప్యం వల్ల సమీకృత మార్కెట్ అసంపూర్తిగా నిర్మాణం జరుగుతోంది.! సకాలంలో బిల్లులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని మధ్యలోనే ఆపి వేశాడు. ప్రస్తుత పాలకుల అలసత్వం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిర్మాణమైన సమీకృత మార్కెట్ బూతు బంగ్లా లాగా మారిపోయింది.!బిచ్చగాళ్లకు, అసాంఘిక శక్తులకు, పోకిరిలకు, తాగుబోతులకు అడ్డాగా మారిపోయింది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం లో ఉన్న సమీకృత మార్కెట్ లో మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయి బహిరంగ మలమూత్ర విసర్జన కేంద్రాలుగా మారిపోయింది.

## వాహనదారులకు ఇబ్బందిగా మారిన వెల్లుల్ల రోడ్డు

మెట్ పల్లి పట్టణం వెల్లుల్ల రోడ్డు వ్యాపార వాణిజ్య దుకాణాలతో అత్యంత రద్దీగా తయారైంది. దీనికి తోడు ప్రతి మంగళవారం వారసంత వెల్లుల్ల రోడ్డులో నిర్వహిస్తున్నారు. ఇదే రోడ్డు మార్గం ద్వారా వెల్లుల్ల గ్రామం లో మెట్ పల్లి పట్టణానికి అత్యంత సమీపంలో ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన ఎల్లమ్మ దేవాలయం ఉంది. ఎల్లమ్మ దేవాలయం కు ప్రతి మంగళవారం వేలాది సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ప్రతి మంగళవారం వారసంత అలాగే ఎల్లమ్మ దేవాలయం వెళ్లే భక్తుల వాహనాలతో రద్దీ కారణంగా ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని అన్ని ఒకే చోట అన్ని వసతులు ఉండేలా సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తయితే వెల్లుల్ల రోడ్డు ఇరువైపులా కూరగాయలు అమ్మే దుకాణదారులు సమీకృత మార్కెట్లోకి తరలించవచ్చు. తద్వారా వాహనాల రద్దీ ప్రయాణికుల ఇక్కట్లు తీరిపోతాయి. గత ప్రభుత్వం సమీకృత మార్కెట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి నాలుగు సంవత్సరాలుగా నిర్మాణ దశలోనే ఉంది. అలాగే ఈ రోడ్డు గుండా వెళ్లే వెల్లుల్ల, బండలింగాపూర్, జగ్గాసాగర్, రామ లచ్చక్కపేట్, ఆత్మనగర్, ఆత్మకూర్ అలాగే నిజామాబాద్ జిల్లా భీంగల్ కు ప్రతిరోజు ఆర్టీసి బస్సులు ప్రైవేట్ వాహనాలు వందలాది సంఖ్యలో వెళుతుంటాయి. సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తయితే రోడ్డు ఇరువైపులా ఉన్న కూరగాయల దుకాణదారులను సమీకృత మార్కెట్ కు తరలిస్తే వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బందులు తీరుతాయి.

## మంత్రులు ఉత్తమ్, తుమ్మలకు విన్నవించిన ఫలితం శూన్యం



డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే కోరుట్ల రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి జగిత్యాల జిల్లా ఇన్చార్జిగా కొనసాగినప్పుడు పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని విన్నవించినా గానీ ఫలితం శూన్యం. ప్రస్తుత జగిత్యాల జిల్లా ఇన్చార్జి మంత్రిగా కొనసాగుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అలాగే అప్పటి ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ ను కూడా ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు ప్రభాతవార్తకు తెలిపారు.

## నిధులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభం

నాగేశ్వరరావు, మున్సిపల్ డి.ఈ

సమీకృత మార్కెట్ నిర్మాణానికి నిధులు జాప్యంతోనే ఆగిపోయినట్లు మున్సిపల్ డి ఈ నాగేశ్వరరావు ప్రభాతవార్త తో తెలిపారు. కాంట్రాక్టర్ కు బిల్లుల మంజూరులో జాప్యం కారణంగా ఆగిపోయిందన్నారు. నిధులు విడుదల అయిన వెంటనే కాంట్రాక్టర్ నిర్మాణ పనులు ప్రారంభిస్తాడని తెలిపారు.

# దుర్వ్యసనాలకు లోనైతే భవిష్యత్తు అంధకారం

### జగిత్యాల ఏరియా సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ కే.లావణ్య

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దుర్వ్యసనాలకు లోనైతే యువత భవిష్యత్తు అంధకారమయమవుతుందని సఖి జగిత్యాల ఏరియా సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ కే.లావణ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో లావణ్య మాట్లాడారు. డ్రగ్స్ తీసుకోవడం మొదట తాత్కాలిక ఆనందం కోసం ప్రారంభమై తరువాత వ్యసనంగామారి, యువత జీవితాలను వారి కుటుంబాలను కోలుకోలేని దెబ్బతీస్తుందని అన్నారు. బాలికలు తాత్కాలిక ఆకర్షణలను ప్రేమగా భ్రమించి, బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. జగిత్యాల సఖి కేంద్రంలో ఇప్పటివరకు నమోదైన 3వేల కేసుల్లో 1400 మైనర్ బాలికలకు సంబంధించినకేసులే కావడం బాధాకరమని లావణ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలికలు, అధ్యాపకులచే డ్రగ్స్ వ్యతిరేఖ ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొట్టాల తిరుపతిరెడ్డి, అధ్యాపకులు కేశనేని తిరుపతి, రిజ్వానా, ఐసిడిఎస్ గ్రేడ్ వన్ ఈవో కే.కవితారాణి, గ్రేడ్ టు ఈవోలు ఎస్.స్వరూపరాణి, ఏ.నిర్మల, ఎస్.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుపై ఆరోపణలు సరికావు

### -మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు పై జరుగుతున్న రాజకీయ కుట్ర రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసే మంత్రి శ్రీదర్ బాబు పై పుట్ట మధు రాజకీయ కుట్రలు ఆమోదయోగ్యం కావు, శ్రీదర్ బాబు పై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయాలనే ప్రయత్నం ఇది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దం అయినా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొన్న సమయంలో,నేడు ప్రజా ప్రభుత్వంలో ఐటి పరిశ్రమల మంత్రిగా బాధ్యతలు స్వీకరించి,రాష్ట్రానికి లక్ష కోట్ల తీసుకువచ్చి,వేల సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించారు.నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, తెలంగాణ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారు.ఎప్పుడూ స్వార్థ రాజకీయాలు చేయకుండా ప్రజల మనసులో స్థానం సంపాదించిన నాయకులలో ముందువరసలో ఉండే వ్యక్తి శ్రీధర్ బాబు అని అన్నారు.పుట్ట మధు తప్పుడు ఆరోపణలు చేస్తూ తన రాజకీయ ప్రయోజనాల కోసం,తన పబ్బం గడుపుకునే ప్రయత్నం చేయడం దురదృష్టకరం.శ్రీదర్ బాబు కుటుంబం ప్రజల కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబం అలాంటి కుటుంబంపై పుట్ట మధు వ్యక్తిగత దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి అవమానం,ఎప్పుడూ కూడా వ్యక్తిగత విమర్శలు ఎదుర్కోని నాయకుడిగా రాష్ట్ర రాజకీయ చరిత్రలో నిలిచారు.ఇలాంటి వ్యక్తి గురించి నీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దుద్దిళ్ల కుటుంబం పై తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల మాజీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోరేవు సంపత్,ముమ్మడి రవి,ఆవుల సంతోష్,కొండ శ్రీనివాస్,మానుమండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వైద్యుని ఆత్మహత్య

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందుల కారణంగా మత్తుమందు తీసుకొని ఓ వైద్యుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.నగరంలోని మంకమ్మతోటకు చెందిన ఎంపటి శ్రీనివాస్ ప్రతిమ మెడికల్ కళాశాలలో అనస్థీషియా విభాగంలో పీజీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో ఓ గదిలో మత్తుమందు తీసుకొని స్పృహ కోల్పోయి ఉండగా అతని భార్య విష్ణుప్రియ అలియాస్ శ్రీనిధి మరో వైద్యుడు అయిన దశరథ నాయక్ కు సమాచారం అందించి హుటాహుటిన అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే శ్రీనివాస్ మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు.తన భర్త పేరు మీద ఆయన స్నేహితుల డబ్బులు అప్పుగా తీసుకొని,అదేవిధంగా బ్యాంకుల్లో కూడా అప్పు సరైన సమయంలో చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొంది.డబ్బులు తిరిగి స్నేహితులు ఇవ్వకపోగా బెదిరించడంతో మానసికంగా ఒత్తిడికి గురైనట్లు తనతో చెప్పాడని సోమవారం యధావిధిగా ఉన్న శ్రీనివాస్ తెల్లవారేసరికి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఫిర్యాదుల్లో పేర్కొంది. తన భర్త వద్ద డబ్బు అప్పుగా తీసుకున్న వ్యక్తులు తిరిగి ఇవ్వకుండా బెదిరించడంతోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని సదరు వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో ఆమె కోరింది.ఈ మేరకు పంచనామా నిర్వహించిన పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి తెలిపారు.

# పశు వ్యాధుల నివారణకు వైద్య శిబిరాలు

**-పశువైద్య, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరేష్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పశువులకు సోకె వ్యాధుల నివారణకు ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్య,పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేష్ అన్నారు.మండలంలోని సత్తక్కపల్లే,మెట్లచిట్టాపూర్ గ్రామాల్లో పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో జరుగుతున్న ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పశువైద్య,పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భోనగిరి నరేష్ మంగళవారం సందర్శించారు.ఈసందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ.. ఆవులు,గేదెలు,4 నెలల పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, టీకాలు వేయడం ద్వారా పశువులకు



వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు.పశువుల సంతాన ఉత్పాదకతలో కూడా మెరుగుదల కలుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు.ఈవ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధని,ఇది సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని,నివారణకు టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం,గర్భ స్రావం వంటివి జరగవని,ఇట్లాంటి అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ కార్యక్రమంని వినియోగించుకొని, వ్యాధి నిర్మూలనకు పాడి రైతులు తోడ్పాడలని కోరారు.ఈకార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్,ఆత్మకూర్ పశువైద్యాధికారి డాక్టర్ వి.అశ్విని పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, గంగాధర్,రమాదేవి,ఆఫీస్ సబ్ ఆర్డినేట్ చిరంజన్,దిలీప్,మోహన్,రజిని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాసిమిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడికి మాజీ మంత్రి సన్మానం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన కళాకారుడు ప్రస్తుత ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ ను మాజీ మంత్రి జీవన్ రెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం సన్మానించారు.కాగా గల్ఫ్ కార్మికుల హక్కుల కోసం తన వంతు బాధ్యతగా అక్కడి కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్న బత్తిని రాజా గౌడ్ ఇటీవల దుబాయ్ వేదికగా మా గల్ఫ్ సంస్థ నిర్వహించిన కార్మిక గీతాలపన లో కార్మికుల కష్టాలపై గీతాన్ని ఆలపించగా రాజాగౌడ్ కు తృతీయ సింగర్ అవార్డు దక్కింది. ఈ అవార్డును ప్రముఖ సినీ గాయకుడు ఆస్కార్ అవార్డ్ గ్రహీత చంద్రబోస్ చేతుల మీదుగా రాజగౌడ్ స్వీకరించగా..ఇది గర్వించదగ్గ విషయం అని జీవన్ రెడ్డి అన్నారు. గల్ఫ్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో.. వెల్లుల్ల గ్రామానికి చెందిన ప్రస్తుత ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ కు దుబాయ్ లోమా గల్ఫ్ సంస్థ కార్మిక గీత ఆలాపనలో ఆన్లైన్ పాటల పోటీలో థర్డ్ సింగర్ అవార్డ్ బత్తిని రాజాగౌడ్ కు రావడం పట్ల జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం రాష్ట్ర గల్ఫ్ జేఏసీ కోర్ కమిటీ సమావేశంలో బత్తిని రాజగౌడ్ కు ఘన సన్మానం చేశారు.ఈకార్యక్రమంలో గల్ఫ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గుగ్గిళ్ళ రవిగౌడ్,ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల, ప్రవాస మిత్రా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైండ్ల రాజిరెడ్డి,భూత్కూరి కాంత,తోట ధర్మేందర్,సిల్వారు శ్రీనివాస్,దామోదర్, జేయేసీ నాయకులు చిలకూరి శ్రీనివాస్,మోహన్ రెడ్డి సంగేమ్,గల్ఫ్ జేఏసీ సభ్యులు, కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ కమిటీ అధ్యక్ష,కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :





పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో హెచ్ఎన్‌డిఎస్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకొని సోమవారం రాత్రి అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గంను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఇల్లందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధ్యక్షులుగా వంగపెల్లి రఘుపతి రావు, ప్రధాన కార్యదర్శిగా గంగుల భూమానందం (నందు) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు రఘుపతిరావు మాట్లాడుతూ.... కమిటీకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి దుర్గ నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ప్రతిక్షణం కృషి చేస్తామని తెలిపారు.కమిటీ వారిని హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించిన అనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు. కోశాధికారి నడికట్ల గంగాధర్,అసోసియేట్ అధ్యక్షులు గుంటుక గంగాధర్, ఉపాధ్యక్షులు సాదుల చిన్నయ్య,సహాయ కార్యదర్శి చెర్లపెల్లి అశోక్ గౌడ్, పారిపెల్లి రాకేష్, చెర్లపెల్లి అంజయ్య గౌడ్,సహాయ కార్యదర్శి ద్యావనపెల్లి ప్రసాద్, సహాయ కోశాధికారి పడిగెల నరేశ్, ముఖ్య సలహాదారులుగా బొమ్మకంటి అనిల్, జంగిటి గంగాధర్, కార్యనిర్వాహక సభ్యులుగా బింగి బాలరాజు,బాస శ్రీహరి, పోతుగంటి నాగరాజు, మండలోజు విద్యాసాగర్, గుంటుక రాజేశ్,రాంపెల్లి నాగభూషణం,గుర్రాల లింబాద్రి, మంతెన రాములు గౌడ్,కాసోజి రమేశ్, గొల్లవత్తిని సత్తయ్యలను ఏకగ్రీవంగా తీర్మానించి ప్రకటించారు. ఈ సమావేశంలో హనుమాన్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దిన్ పాషా జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో కేక్ ఏర్పాటు చేసి పాషా తో కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్,పొట్ట రేవంత్, ముద్దం ప్రశాంత్,మజ్జు,దాసం చందు,మద్దెల వసంత్,నిరేటి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చొరవతో రక్తదానం

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని హాధ్యా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అనుషకు అత్యవసర నిమిత్తం ఏబి పాజిటివ్ రక్తం అవసరం కాగా... అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను సంప్రదించడంతో ఏ బి బ్లడ్ గ్రూప్‌కు చెందిన వేణు బిర్యాని సెంటర్ నిర్వాహకుడు వేణుకు సమాచారం అందించడంతో వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంకు వెళ్లి రక్తాన్ని ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన వేణును అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, పేషెంట్ బంధువులు తదితరులున్నారు.

## డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :



మిషన్ పరివర్తన నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. వివిధ కాలేజీల విద్యార్థిని, విద్యార్థులకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కోట శివకుమార్, శ్రీ శిశు సంక్షేమ మహిళా అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలు, నివారణ మార్గం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహిళా సంక్షేమ అభివృద్ధి శాఖ సిబ్బంది శ్రీవాణి రాకేష్ అజిద్, అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుల్ల ఎల్లమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారులు మంగళవారం ఒక్క రోజుకు చెందినవి లెక్కించగా మొత్తం రూ.59,869/ల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.కాంతారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయము మొత్తము రూ.38,100/లు,హుండీ ద్వారా ఆదాయము రూ.21,769/లు సమకూరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి,దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు,మ్యాత నర్సవ్వ,తదితరులు పాల్గొనగా.. మెట్పల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య రాకుండా పర్యవేక్షణ చేయడం జరిగింది.ఎల్లమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం కోసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకోగా.. భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది విధులు నిర్వహించారని దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి పేర్కొన్నారు



## రక్తదానం ప్రాణధానంతో సమానం



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

౹. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని కల్యాణ లక్ష్మీ  ౹ గార్డెన్స్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథిగా హాజరై, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఎస్పీ రక్తదానం చేసి, రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...రక్తదానం ప్రాణధానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా స్వచ్ఛందంగా యువత ,ప్రజలు, ఆటో డ్రైవర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది సుమారు 460 మంది రక్తదాన శిబిరంలో పాల్గొనడం అభినందించదగ్గ విషయమన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదన్నారు. వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షి ంచడమే కాకుండా సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో ఉంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న ఆపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. మనం చేసే రక్తదానం వలన అత్యవసర సమయంలో, ప్రమాద సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి, తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్, నటేష్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు, డాక్టర్ సంధ్యారాణి, కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గుడ్లరవి, పెండ్యాల కేశవరెడ్డి, బుస్స ఆంజనేయులు , ప్రయాకర్ రావు వేణు కరీంనగర్, సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలి

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 28, ప్రభాతవార్త



రోగులకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ముందుగా దవాఖానలోని మెటర్నిటీ, ఆప్తమాలజీ, ఎమర్జెన్సీ వార్డులు, రక్త పరీక్షల ల్యాబ్ ను పరిశీలించారు. వైద్య సేవలు పొందుతున్న వారితో మాట్లాడి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు చిత్తశుద్ధితో సేవలు అందించాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. రోగులకు మెరుగైన, సంతృప్తికరమైన వైద్య సేవలు అందించడం వైద్యుల ప్రథమ కర్తవ్యంగా భావించాలని సూచించారు. శిబిరానికి ఎందరు వచ్చారు? దవాఖానలోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఆర్థోకి సంబంధించిన సదరం శిబిరం నిర్వహిస్తుండగా, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. సదరం రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, వివరాల నమోదు, తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చిన వారితో మాట్లాడి సౌకర్యాల తీరును ఆరా తీశారు. మొత్తం 50 మందికి ఆర్థోకి సంబంధించిన పరీక్షలు చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. సదరం శిబిరానికి రావడానికి మీరు ఎప్పుడు స్లాట్ బుక్ చేసుకున్నారు? ఈరోజు శిబిరానికి రావాలని మా సిబ్బంది మీకు ఫోన్ చేశారా లేదా అని ఆరా తీశారు. శిబిరం నిర్వహణకు సంబంధించిన వివరాలను వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారుశిబిరానికి వచ్చే వారి కోసం గదిలో మౌలిక వసతులు కల్పించాలని, ఫర్నిచర్ ఇతర ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్, డీఆర్డీఓ శేషాద్రి, వైద్యులు సంతోష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీపీఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలోని అన్ని నిర్మాణాలను జరపాలి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

అభివృద్ధి లో భాగంగా ఆలయంలోని అన్ని నిర్మాణాలను తీసివేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్ (వి టి ఎ డి ఎ వైస్ చేర్మెన్) కు బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. వేములవాడ ఆలయంలో అభివృద్ధి పనుల్లో భాగంగా కోటిలింగాలను అక్కడి నుండి మార్చే ప్రయత్నం చేస్తున్నారని కానీ ఆలయ ప్రాంగణంలో ఇతర మతస్తుల నిర్మాణాలు కూడా ఉన్నవి వాటిని జరపకుండా కోటిలింగాలను జరపాలని ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. దీంతో హిందువుల మనోభావాలు దెబ్బతింటాయి కనుక ముందుగా దర్గాను తొలగించిన తర్వాత ఏ కార్యక్రమమైన చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తరపున జిల్లా అధ్యక్షులు గోపి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల



తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, సంతోష్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజు రెడ్డి, జిల్లా కార్యదర్శి గొప్పడి సురేందర్రావు, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మరియు వివిధ మండలాల అధ్యక్షులు వేణుగోపాలరావు, కోడె రమేష్, మిర్యాల్కర్ బాలాజీ, రాపెల్లి శ్రీధర్, బురుగుపల్లి పరమేష్ సౌల క్రాంతి, బిజెపి సీనియర్ నాయకులు గజ బింకర్ చందు, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజా సమితి కతర్ ఆధ్వర్యంలో వనభోజనాలు

కోనరావుపేట ప్రభాతవార్త

గల్ఫ్ దేశమైన కతర్ లో తెలంగాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో కార్తీకపన భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంప్రదాయ వంటకాలతో భోజనాలు చేసి సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్తీక వన భోజనాలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎంబీసీ కౌన్సిలర్ డాక్టర్ వైభవ్, తెలంగాణ ప్రజా సమితి కతర్ అధ్యక్షుడు గద్య శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు అశోక్ కార్యదర్శి హారిక సతీష్ వేణు ప్రసాద్ రాధిక గౌరీ సతీష్ మనోజ్ కుమార్ ఉపేందర్ శృతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

### టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హైదరాబాద్ లోని టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని ఆధ్వర్యంలో (33) జిల్లాల అధ్యక్ష కార్యదర్శులతో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన సమస్యలైన పెండింగ్ బిల్లుల మంజూరు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు, సిపియస్ రద్దు, పెండింగ్ డిఏ ల విడుదల, నూతన పిఆర్సి మంజూరు, వివిధ శాఖలలో పదోన్నతులు మరియు జిల్లాలోని ఉద్యోగుల ఇతర సమస్యల గురించి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు వివరించి, ప్రభుత్వం ద్వారా త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని కోరినారు. వారి వెంట జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.




## గత ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టింది

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిందని బాధిత కాంగ్రెస్ నాయకులు వాపోయారు. మంగళ వారం కోర్టుకు హాజరైన వారు అనంతరం ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి కోర్టుకు హాజరు కావడం జరుగుతుందని వాపోయారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కరుణ చూపి అక్రమ కేసుల నుండి విముక్తి కలిగించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు పసుల వెంకటి, ఎండి జమాల్, తాట్ల వీరేశం, గూడ నరేందర్ రెడ్డి, జుట్టు నగేష్, ఎండి గాలిబ్, పర్శరాములు, గాదె కనకయ్య ఉన్నారు.

## దళితుల ఆత్మ గౌరవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రభాతవార్త కొనరావుపేట



దళితుల ఆత్మగౌరవ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి కోరారు. కోనరావుపేట మండల కేంద్రంలో మంగళవారం సుప్రీంకోర్టున్యాయమూర్తి సిజెఐబిఆర్ గవాయి పై జరిగిన ఘటనను నిరసిస్తూహైదరాబాదులో నిర్వహించే దళితులఆత్మ రు. ఈసందర్భంగామాట్లాడుతూ హైదరాబాద్ లో నవంబర్ 1న నిర్వహించేదళితులఆత్మగౌరవరాలిని దళితులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బుర్ర శంకర్ కణం రాజు కన్నం దేవయ్య ఉన్నారు. కోనరావుపేటలో పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆదేశించారు. మంగళవారం మండలంలోని కొలనూరు గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పీ ప్రదీప్, ఏఎన్ఎం లు తిరుమల, అశ్విని, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# ఉద్యమ పోరాటాల వలనే ఎస్సీ వర్గీకరణ సాధించాం

◆జగిత్యాల కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు
◆ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన న్యాయస్థాన కోర్టు కు ఎమ్మార్పీఎస్ నేతలు మంగళవారం హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన వస్తుందా సందర్భంగా జాతీయ రహదారు దిగ్బంధం చేయడంలో భాగంగా 2022 సం" ఆగస్టు 3 న కరీంనగర్ ప్రధాన రహదారి మల్యాల ఎక్స్ రోడ్ వద్ద దిబ్బంధం చేశారు. మల్యాల పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. ఏ.2గా నక్క సతీష్, ఏ3 గా సురుగు శ్రీనివాస్, ఏ4,గా బొల్లె అనిల్ పై కేసు నమోదు అయ్యాయి. ఎమ్మార్పీఎస్ నాయకుల తరుపున న్యాయవాది బిరుదుల లక్ష్మణ్ తో జిల్లా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘకాలం పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని న్యాయబద్ధమైన మా పోరాటాన్ని వంచి వేయడానికి మాపై కేసులు పెట్టి ఉద్యమాన్ని ఆపే విధంగా ప్రయత్నించారని తెలిపారు. వెంటనే ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



## వరంగల్ మహా సమాఖ్య సీనియర్ సి.ఆర్.పి.ల సేవలు వినియోగించుకోవాలి

డిఆర్‌డిఓ రఘువరన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ సి.ఇ.ఓ. ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా లో వరంగల్ మహా సమాఖ్య వారి ఆధ్వర్యంలో సీనియర్ సి. ఆర్. పి. లచే 16 మండలాల్లో 16 మండల సమాఖ్యలకు, 12 గ్రామ సమాఖ్య లకు ప్రత్యేక శిక్షణలు/అవగాహన కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి ఏ. రఘువరణ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లో జిల్లా మహిళ సమాఖ్య సమావేశం లో అయన పాల్గొనడం జరిగింది. జిల్లా ఎపిడి సునీత మాట్లాడుతూ సెర్ప్ ఆదేశాల మేరకు మండల, గ్రామ సమాఖ్య లను బలోపేతం చేయడానికి సీనియర్ సి. ఆర్. పి. ల ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఆయా మండలాలలో సంస్థగత నిర్మాణం, సంస్థ ల బలోపేతం చేయడం, ఆదర్శ వంతమైన సంస్థలు గా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఆయా మండలాల సెర్ప్ సిబ్బంది పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందివాలని అన్నారు. ఇట్టి సమావేశం లో డి. పి. ౻య. లు, రమేష్, నారాయణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజ, కార్యదర్శి ఆమనీ, జిల్లా ఎపియం లు గంగాధర్, హుస్సేన్, త్రివేణి, చక్రవర్తి, సత్యం, సీఆర్పీ లు సలిమా, రజిత, స్రవంతి, కళావతి, రేణుక, సహన సుల్తానా, వనిత, అనిత, అన్ని మండలాల మండల సమాఖ్య అధ్యక్షురాళ్ళు, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ తదితరులు హాజరైనారు.

## విజిలెన్స్ అంటే కేవలం ఒక విధి కాదు ఇది ఒక దృక్పథం

జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలి జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారు. అక్టోబర్ 31 న సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి అక్టోబర్ చివరి వారంలో విజిలెన్స్ అవగాహన వారోత్స వాలు భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంలో మంగళవారం జగిత్యాల జిల్లా అధికారుల సమీకృత సముదాయంలో విజిలెన్స్ అవగాహన వారోత్స వాలను సమీక్షా సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధ్యక్షత వహించి జిల్లా అధికారుల సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించారు. అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన మీటింగ్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత విజిలెన్స్ వారోత్స వాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ.. మనందరం నైతికత పారదర్శకత మరియు సేవల పట్ల బాధ్యతగా పనిచేయాలని అవినీతి నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అలాగే మన పనిలో నైతిక విలువలను పాటిస్తూ నిజాయితీకి ప్రాధాన్యమిస్తూ అప్రమత్తంగా ఉంటూ మన ప్రజాస్వామ్యాన్ని బలపరచాలని కోరారు. మనందరం అవినీతికి వ్యతిరేకంగా పోరారని, కలిసి పనిచేయాలని ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు. ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మనమంతా నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యూ.వో బోనగిరి నరేష్, బి.సి సంక్షేమ శాఖ అధికారిణి జి. సునీత, విజిలెన్స్ సి.ఐ ప్రశాంత్ రావు, డిప్యూటీ ఇంజనీర్ విజయ్ శేఖర్, ఏఈఈ సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హాకీమ్, విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్తి విక్రయంపై రైతులకు అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిర్మలాపూర్, పూడూరు గ్రామాల్లో గల రైతు వేదిక లలో రైతు నేస్తం కార్యక్రమాన్ని మంగళవారం రోజున మండల వ్యవసాయ అధికారిని పి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ కిసాన్ యాప్ పైన రైతులకు అవగాహన కల్పిస్తూ రైతులు కేపీఏఎస్ కిసాన్ ఆప్ ద్వారా ముందుగా తేదీ నమోదు చేసుకొని నమోదు చేసుకున్న తేదీలో మాత్రమే పత్తిని మార్కెట్ కి తీసుకువెళ్లి సిసిఐ ద్వారా మద్దతు ధర పొందాలని తెలియజేశారు. అనంతరం తిర్మలాపూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు తమ ధాన్యాన్ని టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడవకుండా కాపాడుకోవాలని, వాతావరణం అనుకూలంగా లేనందున రైతులు వరి కోతలను మరో మూడు రోజుల వరకు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## యాదవులకు సామాజిక న్యాయం దక్కే వరకు పోరాటం కొనసాగిస్తాం

-గనవేని మల్లేష్ యాదవ్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జనాభా దామాషా ప్రకారం యాదవులకు సామాజిక న్యాయం దక్కే వరకు పోరాటం కొనసాగిస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారుజగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని మంగళవారం రోజున యాదవ సంఘ భవనలో నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు, మోతుకు మహేష్ యాదవ్, ఎక్కల్ దేవి మధు యాదవ్, జుర్రు శ్రీనివాస్ యాదవ్, లాలీ చావుల రాం చరణ్ యాదవ్, అత్తిలి లింగన్న యాదవ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం, న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు ధర్మారం గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 66 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులు అందించారు అనంతరం మండల ఇంచార్జి లుగా దండిగ శంకర్, పరుమల మల్లేశం, దండిగ మహేష్, పరుమల రాజ్ కుమార్, యాగండ్ల కుమార్ లని నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మల్లేష్ యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ యాదవ సంఘ పెద్దమనుషులు, గోరె కొమురెల్లి, దండిగ తిరుపతి, పాక మల్లేష్, పరుమళ్ళ రాజేష్, యాగాండ్ల తిరుపతి, కసాడి రాజు, పరుమాళ్ళ కొమురెల్లి, పరుమాండ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీకాల కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి ప్రకాష్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం రూరల్ వంజరుపల్లి గ్రామంలో బుధవారం 16తెల్ల జాతి పశువులకు195 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీకి వచ్చినటువంటి జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర బి ప్రకాష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ్రతి సూక్ష్మ్రజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని చూడి పరీక్షల నిర్వహణకు మెగా క్యాంపు ఏర్పాటు చేస్తామని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావాని పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు విశాల్ నరేష్ జ్యోతి ఆఫీస్ సబార్డినేట్స్ రాజు అనిత గంగయ్య రాములు వెంకటమ్మ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యపోటీలలో పారమిత విద్యార్థుల ప్రతిభ

*కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):*

అంతర్జాతీయ కర్ణాటిక్ మ్యూజిక్,డ్యాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన కూచిపూడి నృత్య పోటీలలో పారామిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి



అవార్డులను కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు .ఈ నృత్యపోటీలలో యస్.అక్షయ సాయి,యం.స్నేహారెడ్డి, యన్.అద్వైత , యం.ప్రణవసాయి,హంసికా యాదవ్, సి.హెచ్.హనీష, వి.సాకేత్,అశ్విక్ యాదవ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి నోబుల్ వరల్డ్ రికార్డ్,భుప్లాస్ వరల్డ్ రికార్డులనుండి ప్రశంసా పత్రాలు, మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన,అనుకర్ రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు లు అభినందించారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక

*కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):*

విద్యార్థులకు క్రీడలలో పాల్గొనడానికి వనరులను కల్పించాలని,తగిన ప్రోత్సాహం అందించాలని దీంతో విజయ అవకాశాలు మెరుగుపడతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారంకొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో విద్యార్థులు



ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినంద సభకు ముఖ్య ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులకు అన్ని క్రీడా రంగాలలో నైపుణ్యం వచ్చే విధంగా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడంతోపాటు సరైన శిక్షణ ఇస్తే విజేతలుగా ఉంటారని చెప్పారు.క్రీడల ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో నిర్వహించినటువంటి ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి అండర్ 14 చెస్ పోటీలలో శివస్,అండర్ 17 విభాగంలో పి.విశ్వంత్, వి. అభిరామ్ అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారని హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రస్థాయి పోటీలలోను జయకేతనం ఎగరవేయాలని, జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సేవ చేయడం అభినందనీయం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

*తిమ్మాపూర్, (ప్రభాత వార్త):*

స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సేవలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్లో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల, వృత్తి విద్యా శిక్షణ కేంద్రానికి నూతన బస్సు ప్రారంభోత్సవం జరిగింది. 26 లక్షల రూపాయలతో శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఈ బస్సు ను అందజేసింది. ఈ కార్య క్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బస్సును ప్రారంభించి మానసిక విద్యార్థులకు కలిసి ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మానసిక వికలాంగుల పాఠశాలను, వృత్తి విద్యా కేంద్రాన్ని స్థాపించి ట్రస్ట్ సభ్యులు నిర్విరామంగా దశాబ్దాల పాటు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగుల మానసిక వికాసానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సేవలను కొనియాడారు. ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మానసిక వికలాంగుల పాఠశాలలో 130 మంది విద్యార్థులు చదువుతున్నారని, 40 మంది ఉపాధి పొందుతున్నారని అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 136 మందికి కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ డీజీఎం సిహెచ్ వెంకట రెడ్డి, బోర్డు డైరెక్టర్ తిరుమల, ట్రస్ట్ వ్యవస్థాపకులు బి.వెంకటయ్య, ఇతర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

**తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**

తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ, ఓపి రిజిస్టర్ ను పరిశీలించారు. గర్భిణీలకు 4 ఏ.ఎన్.సి వైద్య పరీక్షల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వారికి కచ్చితంగా నాలుగు ఏ. ఎన్. సి పరీక్షలు అయ్యేలా చూడాలని తెలిపారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యత పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ఉన్నారు.

**దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం పరిశీలన**

ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అలింకో సహకారంతో నిర్వహించిన దివ్యాంగులకు, వయోవృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. శిబిరానికి హాజరైన వారి వివరాలు, వైద్య పరీక్షల వివరాలు పక్కాగా నమోదు చేయాలని అన్నారు.






## మన్నెంపల్లి శివాలయం నూతన కమిటీ చైర్మన్ గా మేడి అంజయ్య...

*తిమ్మాపూర్, (ప్రభాత వార్త):*

తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామ శివాలయం నూతన కమిటీని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జేజేల సంపత్ ఆధ్వర్యంలో బ్లాక్ అధ్యక్షులు సుదగోని లక్ష్మీ నారాయణ గౌడ్, కార్యకర్తలు సంయుక్తంగా గ్రామం లోని శివాలయం కమిటీ ని ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు.మేడి అంజయ్య చైర్మన్, డైరెక్టర్లు గా రావుల శ్రీనివాస్ గౌడ్,సా నగొండ నర్సింహా స్వామి ,మారకొండ వెంకటేశ్వర్లు, దుర్గం మధునయ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి, ఉపాధ్యక్షులు నాంపల్లి అంజనేయులు, ప్రధాన కార్యదర్శి సానగొండ సంపత్, బీసీ సెల్ అధ్యక్షులు సుదగోని పరశురాముల గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జాఫర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోదర చరణ్ కుమార్ , కిసాన్ సెల్ అధ్యక్షులు తాళ్లపల్లి కొమురయ్య, నాయకులు బుర్ర కనుకయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు పార్నంది దుర్గయ్య, కొయ్యేడ సమ్మయ్య గౌడ్, గుంటి అయోధ్య, గుంటి శ్రీనివాస్, రావుల కృష్ణ గౌడ్, తాళ్లపల్లి కిరణ్ గౌడ్, బూడిద శ్రీనివాస్, కొయ్యేడ తిరుపతి గౌడ్, అశోద రాజమల్లు పాల్గొన్నారు.

## ఐకేపీ సెంటర్ కు ప్రభుత్వ భూమి కేటాయించాలి

*చిగురుమామిడి, (ప్రభాత వార్త) :*

చిగురుమామిడి మండలం లోని బొమ్మనపల్లి గ్రామం లో ఐకేపీ ధాన్య కొనుగోలు కేంద్రానికి పర్మినెంట్ ప్రభుత్వ భూమి కేటాయించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న ఎస్సై అర్ సాయికృష్ణ ఘటనా స్థలం చేరుకొని ధర్నా విరమింప ప్రయత్నం చేశారు కానీ తహసీల్దార్ వచ్చేంత వరకు ధర్నా ఆపేది లేదని భీష్మించడం తో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వెంటనే తహసీల్దార్ కు సమాచారం అందడం తో ఘటనా స్థలం చేరుకొని గ్రామస్తుల సమస్యను స్వయంగా తెలుసుకొని గ్రామం లో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రత్యక్షంగా గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఇట్టి విషయం పై ఐకేపీ కేంద్రానికి ప్రభుత్వ భూమి ఇచ్చే అధికారం తన చేతిలో పూర్తిగా లేదని జిల్లా ఉన్నత అధికారులకు ఇక్కడ ఉన్న సమస్యపై పూర్తి విచారణ చేసి నివేదిక రిపోర్ట్ ను రెండు రోజుల్లో పంపిస్తానని తహసీల్దార్ చెప్పడం తో గ్రామస్తులు శాంతించారు. ఈ



కార్యక్రమంలో గ్రామస్తులు మిట్టపల్లి మల్లేశం, కత్తుల రమేష్, కంది శంకర్, తోట శ్రీనివాస్, మహిళా సంఘాల ప్రతి నిధులు, హమాలి సంఘం నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

*కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):*

అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్ సీతారాంపూర్ లోని శుభంగార్డెన్ లో మంగళవారం అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే"క్రీమోరా2025" పేరిట వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై, కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని విద్యార్థి దశలోనే నిర్దేశించుకొని, వాటిని సాధించేందుకు కఠోర శ్రమతో గమ్యం వైపు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు తయారుచేసుకోవాలని తెలిపారు. గురువు లేని విద్య గుడ్డిదని, అంతర్జాలంలో అనంతమైన విషయ పరిజ్ఞానం ఉన్నప్పటికీ, తరగతి గదిలో అధ్యాపకుల నుంచి పొందిన విద్య ఎంతో విలువైనదని వివరించారు.అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని



వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కావాలని వేచి ఉండకుండా, ప్రైవేట్ రంగంలో అందివచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని కోరారు. అలాగే క్రియాశీలక విద్యా నైపుణ్యాభివృద్ధికి కళాశాలలో ఏర్పాటుచేసిన క్లబ్స్ ఎలా దోహద పడుతున్నాయో వివరించారు. విద్యార్థులు డ్యాన్సులు,వివిధ రకాల పాటలు ఆహుతుల్ని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్,అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వంలో విద్యారంగం నిర్వీర్యం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ప్రజా ప్రభుత్వంలో విద్యారంగ వ్యవస్థ నిర్వీర్యం అయిందని, వంగర గురుకులంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న శ్రీ వర్షిత ది ప్రభుత్వ హత్యే అని శాతవాహన యూనివర్సిటీ స్టూడెంట్ లీడర్ జేఏసి చైర్మన్ చందమల్ల చైతన్య ఆరోపించారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ వర్షిత ఆత్మహత్యకు పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తక్షణమే బాధ్యత




వహించాలని, ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలని, సిబ్బంది పై కూడా మెమో జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దురదృష్టకరమైన సంఘటన పై వెంటనే ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించి, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదని హెచ్చరిస్తున్నాం అని, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్న కనీసం విద్యాశాఖ పట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇంత వరకు విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటని, తక్షణమే విద్యాశాఖ మంత్రిని కేటాయించి గురుకులాల్లో మౌళిక సదుపాయాలను వెంటనే పునర్నిర్మాణం చేయాలని అన్నారు. డార్మెంటరి రూమ్స్ అన్ని చేంజ్ చేసి తక్షణమే విద్యా రంగానికి బడ్జెట్ ప్రవేశపెట్టి నూతన హాస్టల్స్ భవనాలను నిర్మించాలని కోరారు. విద్యాశాఖ పట్ల ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారంటే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి, ఓసి లలో ఉన్నటువంటి పేద కుటుంబంలో పుట్టినటువంటి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించ కూడదని ప్రభుత్వం భావిస్తుందన్నారు. చదువుకుంటే ప్రశ్నించేతత్వం ఏర్పడుతుందని, అతి చిన్న వయసులోనే చాలా మంది విద్యార్థులను బలిగొంటున్నారని, ఇలాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడన్నా పునరావృతం అయితే మాత్రం దీనికి రాబోయే రోజులలో విద్యార్థి లోకం కన్నెర్ర చేస్తుందని అన్నారు. అన్ని విద్యార్థి సంఘాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేసేటువంటి అరాచకత్వాలను ఎండగటతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటి జేఏసి నాయకులు అరుణ్ కుమార్, కొండపాక రాకేష్, బండ అశోక్, సురేష్, విక్రమ్, వినయ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## క్షుద్ర పూజల కలకలం.... ప్రజల ఆవేదన

### -- క్షుద్ర పూజలు చేసే వారిపై పోలీసులు దృష్టి సారించాలి

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం పొలిమేరలో క్షుద్ర పూజల కలకలం రేగింది. ఆదివారం అర్ధరాత్రి దుండగులు పెద్ద చెరువు పెద్ద తూమ్ రహదారి పై క్షుద్ర పూజలు చేసి పందిని బలిచ్చారు. ఈ ఘటనతో గ్రామస్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఉప్పల్, కమలాపూర్ పొలిమేర కావడంతో నిత్యం ఇక్కడ క్షుద్ర పూజలు జరుగుతాయని పలువురు అంటున్నారు. అదే విధంగా గూడూరు లోని 8వ వార్డ్ లో కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఆదివారం రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు పలువురి ఇండ్ల ముందు క్షుద్ర పూజలు చేశారు. నిమ్మకాయలు, కోడిగుడ్డు, టెంకాయలు, కుంకుమ, పసుపు వంటి వస్తువులను ఉపయోగించి క్షుద్ర పూజలు చేయడం గమనార్హం. తెల్లవారుజామున ఇండ్ల యజమానులు బయటకు వచ్చే సరికి క్షుద్ర పూజల దృశ్యాలు చూసి భయభ్రాంతులయ్యారు. వారు ఊహించని విధంగా జరిగిన ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. ప్రజలు తమ ఇండ్ల భద్రత గురించి ఆందోళన చెందుతున్నారు. క్షుద్ర పూజల వల్ల తమకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు. పోలీసులు ఈ విషయాన్ని పరిశీలించి, క్షుద్ర పూజలు చేసే వారిని గుర్తించి పోలీసులు త్వరగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు. పోలీసులు ఈ విషయాన్ని పరిశీలించి, క్షుద్ర పూజలు చేసే వారిని గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.



## మానేరు వాగులో..

## " చాట్ " పవిత్ర పూజలు..

### బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల పవిత్ర పర్వదినం..

### గంగమాతకు హారతులు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

ఉత్తర భారతదేశంలో ఆ ప్రాంత ప్రజలు అత్యంత పరమ పవిత్రంగా కార్తికమాసంలో వచ్చే చాట్ పర్వదినాన్ని నది పరివాహక ప్రాంతాలలో అత్యంత భక్తిశ్రద్దలతో పసుపు, కుంకుమ చెరుకు గడలు, పలు రకాలైన పూజ సామాగ్రితో చాటల వస్త్రాలు ఉంచి గంగమాతను పవిత్రంగా



ఆరాదిస్తారు. అందులో భాగంగానే మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కలుపల్లి, గోవిందాపూర్ మానేరు వాగులో ఉత్తర ప్రదేశ్, బీహార్‌కి చెందిన సుమారు 30కుటుంబాలు ఉదయం 6-7 గంటల సమయంలో నదిలో స్నానాలు ఆచరించి, పవిత్ర పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా మహిళలు మాట్లాడుతూ తాము గత ఐదు సంవత్సరాలుగా ఉపాధి నిమిత్తం జమ్మికుంటలో నివాసం ఉంటున్నామని, ఈ చాట్ పూజ నిర్వహించడం వల్ల ప్రజలతో పాటు తమ కుటుంబాలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉంటారని మహిళలు తెలిపారు. తమ తాతలు, తండ్రుల నాటి నుండి ఈ చాట్ పూజ కార్యాక్రమాలను ప్రతియేట నిర్వహిస్తామని, ప్రతి సంవత్సరం గోవిందాపూర్ (కలుపల్లి) వాగుకు వచ్చి ఇక్కడ పూజలు నిర్వహించి వంటవార్పు చేసుకుని భోజనాలు ఆరగిస్తామన్నారు. గంగమాతకు హారతివ్వడం తమ ఆచారం అన్నారు. చాట్ పూజలు ఈ ప్రాంత ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## సర్దార్ ఐక్యత మార్చ్ విజయవంతం చేయాలి

### --మాడ వెంకట్ రెడ్డి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

సర్దార్ ఐక్యత మార్చ్ ను విజయవంతం చేయాలని బిజెపి హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు పేర్కొన్నారు. మంగళవారం తూర్పాటి రాజు ఆధ్వర్యంలో శివమందిర్ లో సర్దార్ ఐక్యత మార్చ్ సన్నాహక సమావేశంను బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్బంగా ఈనెల 31న కరీంనగర్ లో తెలంగాణ చౌక్ నుండి టవర్ సర్కిల్ వరకు నిర్వహించే కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్బంగా దేశంలోని 560 సంస్థానాలను ఒక్క జెండా కిందకు తెచ్చి, భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడిని, ప్రతి ఒక్కరు ఆయనను స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, బిజెపి సీనియర్ నాయకులు సబ్బని రమేష్, అంకటి వాసు, పారుపల్లి కొండల్ రెడ్డి, దోరి ఐలయ్య, బూత్ అధ్యక్షులు క్యాస వెంకటేష్, రాజేష్ ఖన్నా, దేవేంద్ర, మాడిశెట్టి మల్లేశం, గుర్రం సంతోష్, తుర్పాటి రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.






## శారీరక శ్రమ మనిషిని ఆరోగ్యంగా ఉంచుతుంది.. ఏసిపి మాధవి

### జెండా ఊపి సైకిల్ ర్యాలీ ప్రారంభించిన ఏసిపి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

ఆధునిక సమాజంలో ప్రతి పౌరుడు ఆరోగ్యంగా ఉండాలంటే చిన్ననాటి నుండే శారీరక శ్రమ అవసరం. అత్యంత అవసరమని, సమకాలిన జీవన విధానంలో ఫాస్ట్‌ఫుడ్ అలవాట్ల వల్ల శరీరం గుల్ల అయిపోతుందని, శారీరానికి ఏదో ఒక శ్రమ కల్గించాలని హుజూరాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వి మాధవి అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా హుజూరాబాద్‌లో జెండా ఊపి సైకిల్



ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎసిపి మాధవి ముఖ్య అతిథిగా హజరుకాగా, సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ ఉన్నతాధికారులు హజరైయ్యారు. ర్యాలీ హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ నుండి మొదలుకుని, రాజపల్లి మీదుగా తిరిగి హుజూరాబాద్‌కు చేరుకున్నారు. అనంతరం ఎసిపి మాధవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ దయనందన జీవితంలో వ్యాయామాన్ని తప్పనిసరిగా ఒక భాగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేసారు. వ్యాయమంతో ఎటువంటి రుగ్మతలైన తగ్గించుకోవచ్చని ఆమె అన్నారు. శారీరక శ్రమ ఉన్న ప్రతి వ్యక్తి ఈ సమాజంలో వ్యాధుల బారిన పడకుండా ఉంటారని శరీరానికి నడక, రన్నింగ్, ఆటలు, వ్యవసాయపు పనులు, సైకిలింగ్ అనేక విధాలుగా శరీరానికి శ్రమ కల్పించాలన్నారు. ఈ నెల 30న మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హజరుకావాలని ఎసిపి మాధవి విజ్ఞప్తి చేసారు. అన్ని ధానాల కన్న రక్తదానం చాలా గొప్పదన్నారు. ఒక వ్యక్తి ఇచ్చే రక్తం కొందరి ప్రాణాలను కాపాడుతుందన్నారు. రక్తదానం చేయడం వల్ల అమరులైన పోలీసులకు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని ఎసిపి మాధవి అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ సిఐ కర్నాకర్, రూరల్ సిఐ పులి వెంకట్, జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ, రూరల్ సిఐ లక్ష్మీనారయణ, ఎస్సైలు యూనస్, తిరుపతి, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్థానిక గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం స్టీల్ ప్లేట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సమయంలో ఉపయోగపడేలా, ట్రస్ట్ చైర్మన్ గంగిశెట్టి జగదీశ్వర్ ఈ ప్లేట్లను అందజేశారు. విద్యార్థులు ఈ వస్తువులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సమ్మిరెడ్డి, ట్రస్ట్ చైర్మన్ గంగిశెట్టి జగదీశ్వర్, ఉపాధ్యాయురాలు పరాంకుశం సుహాసిని సహ ఇతర ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భూమి ఆన్‌లైన్ లోపాలను తక్షణమే పరిష్కరించాలి

**-మార్కెట్ మాజీ చైర్మన్ ఐలయ్య యాదవ్**

ఓదెల-ప్రభాతవార్త:

భూమి వివరాల ఆన్లైన్ నమోదు సమయంలో జరిగిన అనేక తప్పిదాల కారణంగా రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని తక్షణమే పరిష్కరించాలని పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఓదెల తహసీల్దార్ దిరాజ్ కుమార్ కు రైతుల తరఫున వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల భూమి వివరాల ఆన్లైన్ నమోదు సమయంలో జరిగిన అనేక తప్పిదాల కారణంగా రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం ఫలితంగా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ రైతులు రోజూ తిరుగుతూ చెప్పులకే గీతలు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఆన్లైన్ వెబ్‌సైట్‌లో సవరణలకు ఆప్షన్ లేకపోవడం వల్ల, తప్పుగా నమోదు అయిన వ్యక్తిని తహసీల్దార్ కార్యాలయంలో సంతకం చేయమని రెవెన్యూ అధికారుల ఆదేశాలు రావడం రైతులకి మరింత భారమని అందరూ ఆవేదన వ్యక్తం చేశారు వివరాలు సరిగా నమోదు కాకపోవడం వలన నకిలీ పట్టాదారులు పుట్టి అసలైన యజమానులతో వాగ్వాదాలు, వివాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ సంఘటనలు తరచూ మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు.భూములు



కోల్పోయిన బాధిత పట్టాదారులు రైతు భరోసా, పంటరుణాలు, పంట అమ్మకాలు వంటి హక్కుల నుండి వంచితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నకిలీ పట్టాలకు స్వస్తి చెబుతూ బాధిత రైతులకు న్యాయం చేయాలని, నకిలీ పట్టాదారుల పేర్లు రద్దు చేసి అసలైన యజమానుల హక్కులు పునరుద్ధరించాలన్నారు ఈ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గుండేటి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. రైతుల హక్కుల రక్షణలో రెవెన్యూ అధికారులు కర్తవ్యనిష్ఠతో వ్యవహరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కామని శ్రీనివాస్, తూడి మధునయ్య, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## జిల్లాలో ముగ్గురు నూతన ఎంపిడిఓలు నియామకం

**కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిడిఓలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలో ముగ్గురు నూతన ఎం పిడిఓలు నియమి తులయ్యారు. గ్రూప్ 1 ఫలితాలలో 509 ర్యాంకు సాధించిన కరీంనగర్‌కు చెందిన కంకణాకల శ్రీజ రెడ్డి, 609 ర్యాంకు సాధిం చిన జగిత్యాలకు చెందిన వేముల సుమలత, 446 ర్యాంకు సాధించిన కరీంనగర్ జిల్లాకు చెందిన సాదినేని ప్రియాంకలను పెద్దపల్లి కేడర్‌కు కేటాయించారు. గ్రూప్ 1 నియామకాలలో భాగంగా జిల్లాకు కేటాయించిన 3 ఎంపిడిఓలు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్షను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కంకణాల శ్రీజ రెడ్డిని మంథని ఎంపిడిఓగా, వేముల సుమలతను అంతర్గాం ఎంపిడిఓగా, సాదినేని ప్రియాంకను కమాన్‌పూర్ ఎంపిడిఓగా కలెక్టర్ నియమించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఒ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యార్థులకు ఓపెన్ హౌస్

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక అడ్డ గుంటపల్లికి చెందిన కృష్ణవేణి హైస్కూల్ విద్యా ర్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని మంగళ వారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆత్మరక్షణ, మాదకద్రవ్యాలు, షీ టీంలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎఫ్ఐఆర్, సైబర్ నేరాలు, రికార్డ్ షీట్స్ విభాగాలను ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## 36వ సారి రక్తదానం... చేసిన మాజీ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని సింగరేణి ఆసుపత్రిలో మంగళవారం ఓ పేషంట్‌కు ఎబి పాజిటివ్ రక్తం అత్యవసరం అయ్యింది. విషయం తెలుసుకున్న రామగుండం కార్పొరేషన్ 44వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఎండి.ముస్తఫా రక్తదానంకు ముందుకు వచ్చారు. మంగళవారం సింగరేణి ఆసుపత్రికి వెళ్ళి పేషంట్‌కు రక్తం అందించారు. కాగా రక్తదానం చేయడం ఇది 36వ సారని ఎండి.ముస్తాఫా తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాత ఎండి.ముస్తాఫాకు పేషంట్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. 36వ సారి రక్తదానం చేసిన ఎండి.ముస్తాఫాను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## సింగరేణి ఆర్జీ 2 జిఎంకు మహిళ ఉద్యోగుల సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం క్రేచ్, లేడీస్ రెస్ట్ హాల్ ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తున్న జిఎం బి.వెంకటయ్యను మహిళా ఉద్యోగులు మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిరీష, హిమవర్ష, అశ్విని, పిఎటుజిఎం కృష్ణమూర్తి, ఎఐటియుసి జిఎం ఆఫీస్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ చిట్టంపల్లి మహేందర్, లేడీస్ రిప్రజెంటేటివ్ దివ్య, మేకల లక్ష్మి, శ్రీలక్ష్మి, సిరిచందన, మెహరాజ్, శ్యామల, మాధవి, సమీర, ప్రియాంక, కావ్య, జయ, స్వాతి, భాగ్యలక్ష్మీ, జమున, హారిక తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో పలు ప్రారంభోత్సవాలు చేసిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో జిఎం బి.వెంకటయ్య మంగళవారం పలు ప్రారంభోత్సవాలు చేశారు. పోతకాలనీలో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌ను, నూతన ఫంక్షన్ హాల్ కేర్ టేకర్ రెస్ట్ షెల్టర్‌ను జిఎం ప్రారంభించారు. అదేవిధంగా బంగ్లాస్ ఏరియాలో పార్క్, వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 2 ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య, ఎఐటియుసి బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, ఏరియా అధికార ప్రతినిధి, డిజిఎం పర్సనల్ అరవింద్ రావు, డిజిఎం సివిల్ ధనుంజయ్, డిజిఎం ఐఇ చంద్రశేఖర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మొహమ్మద్, సివిల్ ఈఈ రాజు తదితరులున్నారు.

## మహిళల భద్రతకు షీ టీం భరోసా

**-షీ టీం ఇన్‌ఛార్జి, పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ సిఐ పురుషోత్తం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మహిళల భద్రతకు షీ టీం భరోసా ఇస్తుందని షీ టీం ఇన్‌ఛార్జి, పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ సిఐ పురుషోత్తం, షీ టీమ్ ఇన్‌ఛార్జి ఎస్ఐ లావణ్య అన్నారు. పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ముందు ప్రజలకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్, ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, వాటి నుంచి ఎలా బయట పడటంపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాల్లో, జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యా ర్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్య క్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐలు రవళి, రాజమణి, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, షీ టీమ్ సభ్యులు మోనిక, సురేష్, స్నేహలత ఉన్నారు.



## వుషులో సత్తా చాటిన గోదావరిఖని విద్యార్థులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 26న నిజామాబాద్‌లో ఖేలో ఇండియా రాష్ట్రీయ వుషు ఛాంపియన్‌షిప్ జరిగింది. పెద్దపల్లి జిల్లా తరుపున గోదావరిఖనికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో సాండా ఫైటింగ్‌లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. అండర్ 1760 కేజీల విభాగంలో సిగిరి శ్రావ్యం జలి బంగారు పతకం, అండర్ 1225 కేజీల విభాగంలో యాసర్ల అరుషి వెండి పతకం, అండర్ 1445కేజీల విభాగంలో బూడిద ఉధంతిక కాంస్య పతకాలు సాధించారు. వీరిని తెలంగాణ ప్రెసిడెంట్ ఉమర్, జాయింట్ సెక్రటరీ సతీష్, పెద్దపల్లి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ కుమార్ అభినందించారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలకై తరలింపు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి మంగళవారం షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి, ప్రత్యేక బస్సులో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, ఉపాధ్యక్షులు పోకల ఆంజనేయులు, సెక్రటరీ ముదతనపల్లి సారయ్య, ట్రెజరర్ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా పారిశ్రామిక ప్రాంతంలోని పేదలకు రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్సలు నిర్వహిస్తున్నామని, నిరుపేద కుటుంబాల మహిళలు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేకుర్తి ఆసుపత్రి వైద్యులతోపాటు సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు బంక రామస్వామి, తిలక్ చక్రవర్తి, ఆకుతోట రంగమ్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మరో బీహార్‌గా మారిన తెలంగాణ రాష్ట్రం

**-విద్యార్థినిల పట్ల ఇంత అమానుషమా?**

**-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

మల్యాల, ప్రభాతవార్త: గంగాధర మండలం కురిక్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన అమానీయమైన సంఘటనకు బాధ్యులైన ప్రతి ఒక్కరిని ఉద్యోగాల నుండి రిమూవ్ చేసి , సంఘటనకు బాధ్యులైన వారిపై చట్టా రీత్యా చర్యలు తీసుకోవాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ డిమాండ్ చేశారు, మంగళవారం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం మరో బీహార్ గా మారిందని, విద్యార్థుల పట్ల అమానుష సంఘటనలు జరగడం , విద్యాశాఖలో కనీసం సమీక్షలు, అధికారుల తనిఖీలు లేకపోవడం ప్రభుత్వ తీరుకు అద్దం పడుతుందనీ విమర్శించారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అనంతరం వివిధ కారణాలతో సుమారు 5060 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు పలు విద్యాలయాలలో కీచక పర్వ సంఘటనలు ఉదంతాలు వెలుగులోకి వచ్చినప్పటికీ ప్రభుత్వం సమీక్ష నిర్వహించిన దాఖలాలు లేవని ఆయన ఆరోపించారు, గతంలో కేసీఆర్ పాలనలో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకున్నారని ఆయన అన్నారు,

# కురిక్యాల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సస్పెన్షన్

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

చొప్పదండి /గంగాధర ప్రభాతవార్త: గంగాధర మండలం కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ ఎండి.యాకుబ్ పాషా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో సంఘటనను ఉన్నతాధికారులకు నివేదించడం, వాస్తవాలు దాచడం, నిరక్ష్యం కారణంగా జడ్పీహెచ్ఎస్ కురిక్యాల గ్రేడ్2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు టీ.కమలను విధులనుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా లైంగిక వేధింపులకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముగ్గురు సభ్యుల అధికారుల బృందాన్ని విచారణకు ఆదేశించారు. విచారించిన బృందం తమ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించింది. ప్రధానోపాధ్యాయురాలు కమల జరిగిన సంఘటనను దాచిపెట్టాల్సిందిగా పాఠశాల సిబ్బందిని బెదిరించారని, విద్యార్థుల భద్రతను ఆమె విస్మరించారని, జరిగిన సంఘటనను ఉన్నతాధికారులకు తెలియజేయకుండా వాస్తవాలు దాచారని విచారణ కమిటీ తమ నివేదికలో వెల్లడించింది. దీంతో కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.కమలను విధులనుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు అమలులో ఉన్నంతకాలం ప్రధానోపాధ్యాయురాలు కమల ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళరాదని ఆదేశించారు. ఈ ఘటనలో ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా ఇదివరకే సస్పెన్షన్ అయిన విషయం తెలిసిందే.

## ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి సామాజికవేత్త తుడి లచ్చన్న

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీలపై జరిగిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సామాజిక వేత్త తుడిలచ్చన్న ప్రభుత్వ పాఠశాలలో బాలికల బాత్రూంలో కెమెరా వ్యవహారం సమాజానికి సిగ్గుచేటని పేర్కొన్నారు చిన్నారుల భద్రత పట్ల నిర్లక్ష్యం చూపిన బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యా సంస్థలు పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పుడు ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పాఠశాలలో భద్రత చర్యలు తీసుకోవాలని. సీసీ కెమెరాలు మరియు భద్రత సిబ్బంది ని ఏర్పాటు చేయాలని సామాజికవేత్త తుడి లచ్చన్న కోరారు.బాధిత విద్యార్థినుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని తెలిపారు.

## మల్యాల ప్రభుత్వ కళాశాలలో నిషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు, కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల నివారణ కోసం పాటుపడతామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ,డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి విద్యార్థి పాటుపడాలని, యువత డ్రగ్స్‌కు లోనైతే జీవితాలు నాశనం కావడమే కాకుండా సమా జానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుందనీ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల విని యోగం వల్ల జరిగే నష్టాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలన్నారు, కార్యక్రమంలో మల్యాల ఐసిడిఎస్ సిడిపిఓ వరలక్ష్మి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## పశు సంరక్షణపై రైతులు శ్రద్ధ చూపాలి

**-పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

చొప్పదండి ప్రభాతవార్త:రైతులు పశు సంరక్షణపై శ్రద్ధ చూపాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు ఈ మేరకు చొప్పదండి మండలంలోని రేవెల్లి రుక్మాపూర్ గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయగా ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు ఎలాంటి రుగ్మతలు ఉన్న స్థానికంగా ఉన్న పశు వైద్యాధికారులను కలిసి తక్షణ చర్యలు చేపట్టుకోవాలని సూచించారు రైతులు పశువులు కలిగిన వారు తప్పకుండా గాలికుంటు వ్యాధి టీకాలను వేయించుకోవాలని అన్నారు ఈ సందర్భంగా 360 పశువులకు టీకాలను వేశారు. అశోక్ వైద్యాధికారులు డాక్టర్ శశికాంత్ రెడ్డి డాక్టర్ రామకృష్ణ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన గ్రామ కార్యదర్శి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెద్ద కురవపల్లి గ్రామంలోని పంచాయతీ రోడ్డుపై పలు గుంతలు ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వారు గ్రామస్తులు ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ర వెంకటరామిరెడ్డి కార్యదర్శి సల్మాన్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన స్పందించి రోడ్డుపై గుంతలను పూడ్చివేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు రోడ్డు కిరువైపులా చెట్ల కొమ్మలు రోడ్లపైకి వచ్చాయని వాటిని కూడా తొలగించాలని కోరారు.

## కొండగట్టులో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

మల్యాల , ప్రభాతవార్త:





ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా మంగళ వారం రాత్రి శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, స్వామివారి అభిషేక మహా మండపంలో భజన కార్యక్రమం తో పాటు సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వ హించారు, ఈ కార్యక్రమంలో భక్తులు కూడా పాల్గొన్నారు. అంతే కాకుండా అర్చకులు వేద పండితులచే కార్తీక ప్రమిదలతో ఆలయ పరిసరాల్లో స్వస్తిక్ ఆకారం దీపాలు వెలిగించి పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చ కులు, అధి కారులు, వేద పారాయణ దారులు ,భక్తులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## బాధ్యులైన ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఫోనులో మాట్లాడిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**బాలికలను వేధించిన అటెండర్ యాకుబ్ పాషాను పూర్తిగా విధుల నుండి తొలగించాలి**

**పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరిని బదిలీ చేయాలని కోరిన ఎమ్మెల్యే**

**ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేసిన విద్యాశాఖ అధికారులు**

గంగాధర,ప్రభాత వార్త: గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వేధించిన ఘటనలో ఉపాధ్యాయులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ తో ఫోన్లో మాట్లాడి పాఠశాలలో ఉపాధ్యాయులందరిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. విద్యార్థులను వేధించిన అటెండర్ యాకూబ్ పాషా విధుల నుండి పూర్తిగా తొలగించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ మెమోలు జారీ చేసినట్లు, ప్రతి ఉపాధ్యాయుని పాఠశాల నుంచి బదిలీ చేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం తెలిపారు.

## నూకపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్యాల ,ప్రభాతవార్త:



మల్యాల మండలంలోని నూకపల్లి సింగిల్ విండో పరిధిలోగల మద్దుట్ల, గొర్రె గుండం, ఒబులాపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు,రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా సూచించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ పోతానీ రవి , మ్యాక లక్ష్మణ్, మిలిటరీ శ్రీనివాస్ , బోయినపల్లి అరుణ్, వలి మహ్మద్, కోరే రెడ్డి, నరేష్, భూమన్న, మహిపాల్ ,శేఖర్, నరసింహారెడ్డి ,మల్లేశం, రాజిరెడ్డి ,బండి రవి గౌడ్ గుగ్గిళ్ళ తిరుపతి, బత్తిని మనోజ్ క్రాంతి, య శ్వ స్వామి రెడ్డి, సింగిల్ విండో సీఈవో అనిల్ రెడ్డి, బండి మహేష్ పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చిన అమర గాని రాజ్ కుమార్

చొప్పదండి ప్రభాతవార్త

మండల పరిధిలోని కొలిమి కుంట గ్రామంలోని ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి పలు ప్రమాదాలు సంభవించడంతో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు అమర గాని రాజకుమార్ సామాజిక బాధ్యతతో స్పందించి తన సొంత ఖర్చులతో రోడ్డుపై ఏర్పడిన గుంతలను సిమెంట్ కంకర ఇసుక తో కలిపి పూడ్చివేశారు గతంలో జరిగిన కొన్ని సంఘటనలు ఆయనను కలిచి వేశాయని ప్రమాదాలు జరగకుండా సామాజిక బాధ్యతగా ఆయన రోడ్డుపై గుంతలు పూడ్చినందుకు పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మునీందర్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు

**బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ**

**దర్గా-కోటిలింగాల అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాలి**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

వేములవాడ రాజన్న ఆలయంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న పనులు భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారుఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు, ఐదు నెలలుగా దేవాలయం పనులు ఎప్పుడు మొదలవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే అంశంలో స్పష్టత లేకుండా జరుగుతున్నాయనీ, దేవా దాయ శాఖ అధికారులు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదనీ, అధికార పార్టీ మాత్రం తాము అభివృద్ధికి అడ్డుగా మారుతున్నామనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు జరుగుతుండగా భక్తులకు కనీసం రెండు నుంచి మూడు గంటలైనా దర్శనం కల్పించాలని,మే 14న బంద్ సమయంలో అఖిలపక్ష కమిటీ తరఫున ఇదే డిమాండ్ చేశామని గుర్తుచేశారు.కోటిలింగాలను తొలగించే ఆలోచన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని అదే సమయంలో ఆలయంలో ఉన్న దర్గాను అలాగే ఉంచి, కోటిలింగాలను మాత్రమే తొలగిస్తే మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉందనీ, కాబట్టి ప్రభుత్వం రెండు అంశాలపై సమాన నిర్ణయం తీసుకోవాలన్నారు. లేకుంటే కోట్లాది హిందువుల ఆత్మగౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు.దేవాదాయ శాఖ సెక్యులర్ శాఖనా? లేక



మతపరమైన శాఖనా అని ప్రశ్నించిన ప్రతాపరామకృష్ణ,పవర్ ప్రెజెంటేషన్ రోజున కూడా అధికారులు దర్గా అంశంపై స్పష్టత ఇవ్వలేదన్నారు. ఇది భక్తుల్లో అనుమానాలు కలిగిస్తుందని విమర్శించారు.వేములవాడలో హిందూ, ముస్లిం వర్గాలు శతాబ్దాలుగా సామరస్యంగా జీవిస్తున్నప్పటికీ, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆ సామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశంపై స్పందించాలని, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, రెండు వర్గాల మధ్య సమతౌల్యం ఉండేలా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. దేవాదాయ శాఖ ఒక వారం రోజుల్లో దర్గా అంశంపై స్పష్టత ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. లేకపోతే బీజేపీ భవిష్యత్ కార్యాచరణలో రాజీ ఉండ దన్నారు. ఈ సమావేశంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, నాయ కులు రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, వివేక్ రెడ్డి, సాయి, బిల్లా కృష్ణ, మహంకాళి శ్రీనివాస్ రేగుల రాజ్ కుమార్ రేనికింది అశోక్, కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## తుఫాన్ వలన నష్టపోకుండా రైతులు జాగ్రత్త పడాలి

**తహసిల్దార్ పుష్పలత**



రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల రైతులు, ప్రజలుతుఫాన్ వలన నష్టపోకుండా రైతులు జాగ్రత్త పడాలి అని తహసిల్దార్ పుష్పలత సూచించారు. రానున్న రెండు రోజులపాటు తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు ఉన్నందున రైతులు జాగ్రత్త పాటించాలన్నారు. వాతావరణ కేంద్ర సూచనల మేరకు రెండు రోజులలో (28, 29 తేదీలలో) భారీ వర్షాల నేపథ్యంలో వరి కోయని రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలన్నారు. వరి కోతలు కోసిన వారు కొనుగోలు కేంద్రాలలో వరికుప్పలు తడవకుండా, రంగు మారకుండా కుప్పలపైన, క్రింద టార్పాలిన్ కవర్లుకప్పలన్నారు. చుట్టూ నీరు నిలవకుండా కందకాలుగాని, దాన్యపు తాళ్ళు ఉనుక కుప్పల చుట్టూ ఉంచుకోవాలని, పల్లపు ప్రాంతాలలో గల ధాన్యపు కుప్పల ను ఎత్తుప్రాంతాలకు తరలిం చుకోవాలి అన్నారు. తుఫాను ప్రభావం ముగిసే వరకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నం

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారాయణ**

రుద్రంగి ప్రభాత వార్త:

సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నమని, దాడికి నిరసనగా హైదరాబాద్లో నవంబర్ 1నిర్వహించే భారీ నిరసన కార్యక్రమానికి మండలం నుండి ప్రజలు భారీగా తరలిరావాలని రుద్రంగి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారాయణ అన్నారు.సోమవారం రుద్రంగి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ విహెచ్పి ఆధ్వ ర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారాయణ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి అప్రజాస్వామికమన్నారు.దాడి చేసిన వారిని కఠిన చర్యలు తీసుకోవా లన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్ లో నవంబర్ 1న భారీ నిరసన కార్యక్రమం నిర్వహిం చడం



జరుగుతుందన్నారు. నిరసన కార్యక్రమానికి మండలం నుండి కులాలకు అతీతంగామండల ప్రజలు భారీగా తరలిరావాలన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు కట్కూరి దాసు, దయ్యాల కమలాకర్, బోయిని చం ద్రయ్య, పెద్దులు, సింగారపుగంగారెడ్డి, లింగయ్య, నేదురి సునీల్, లచ్చిరెడ్డి, సుదర్శన్, నరసింగరావు, మల్లేషం, నరసయ్య, నాగేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులుతీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడిబియ్యం, కళ్ళు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకు న్నారు. బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్ లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4 గంటల సమయం పట్టింది.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి**

చందుర్తి అక్టోబర్ 28 ప్రభాతవార్త:



రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. చందుర్తి మండలంలో లింగంపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏ ర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం పవన్ కుమార్ నాయకులు గణేష్, రాములు, కృష్ణ రైతులు పాల్గొన్నారు.

## రైతులు విత్తనోత్పత్తిపై దృష్టి సారించాలి

చందుర్తి, ప్రభాతవార్త:




రైతులే తమ వ్యవసాయ క్షేత్రాలలో విత్తనోత్పత్తి చేసుకునే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ హరికృష్ణ, చందుర్తి మండల వ్యవసాయ అధికారి దుర్గారాజు అన్నారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ముకుందం అనే రైతుకు చెందిన పొలంలో క్షేత్ర దినోత్సవం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించారు. ప్రభుత్వం అందించిన డబ్ల్యూ జి ఎల్ 915 విత్తన పనితీరును వివరించారు.అనంతరం వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతి రెవిన్యూ గ్రామానికి ముగ్గురు రైతులను ఎంపిక చేసి నాణ్యమైన విత్తనాలను ప్రతి గ్రామానికి సరఫరా చేయడం అనే కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. అందులో భాగంగా పంట పొలాన్ని దిగుబడితో పాటు నాణ్యత పరిమా ణాలను పరిశీలించామన్నారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ శాఖ అధికారి దుర్గరాజు, శాస్త్రవేత్తలు డాక్టర్ కే మదన్మోహన్ రెడ్డి, ఎం రాజేంద్రప్రసాద్, డాక్టర్ రజినీకాంత్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శిరీష రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**-ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య**

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:

ప్రభుత్వమే ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ఏఎంసీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం లోని గోవిందరావుపేట తండా,బావుసాయిపేట, మామిడిపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాక్స్ చైర్మెన్ బండ నర్సయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అన్ని రకాల వసతులు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం సన్న రకాల వడ్లను పండించే రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాలుకు అదనంగా రూ.500 అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, డీపీఓ శ్రీనివాస్, ఏపీఎం నర్సవ్వతి, మాజీ సర్పంచ్ లు బైరగొని నందు గౌడ్, బాలరాజు,కొక్కుల నర్సయ్య,కర్రోళ్ల భాస్కర్,ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుగ్లోత్ పద్మావతి నాయకులు ప్రకాష్,భూక్య తిరుపతి, శ్రీనివాస్,మల్లేశం సాగర్,రాంరెడ్డి, అమృతరావు, సెక్రెటరీలు నవీన్,సతీష్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణే పోలీసు శాఖ ప్రథమ ధ్యేయం

**-గోదావరిఖని ఎసిపి మడత రమేష్**

**-ముత్తారంలో సైకిల్ ర్యాలీ**

**ముత్తారం, ప్రభాతవార్త:**

శాంతి భద్రతల పరిరక్షణే పోలీసు శాఖ ప్రథమ ధ్యేయమని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అన్నారు. పోలీసు అమవీరుల వారోత్సవాల్లో భాగంగా ముత్తారం మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ జరిగింది. కాల్వ శ్రీరాంపూర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ముత్తారం మండలంలోని పోతారం, సర్వారం, లక్కారం, మచ్చుపేట గుండా కొనసాగింది. ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ మండలానికి చెందిన 30 మంది యువకులతో కలిసి స్థానిక ఇదులాపూర్ వద్ద ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ సైకిల్ ర్యాలీ చేపట్టడం జరిగిందని, పోలీసులు నిరంతరం



శాంతిభద్రత పరిరక్షణే కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం ముందుండి పని చేస్తున్నారని, పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని సిఐ రాజు గౌడ్, ముత్తారం ఎస్ఐ రవి కుమార్ తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ 100శాతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంపై అధికారులతో సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు క్షేత్రస్థాయిలో 100శాతం ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100శాతం మార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ



పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డిఆర్డిఓ కాళిందినీ, డిపిఓ వీర బుచ్చయ్య, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్**





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చుననీ ప్రభుత్వం అన్ని విధాల ఆయిల్ ఫామ్ సాగుకు సహక రిస్తుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గడ్డ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు జగిత్యాల్ రూరల్ మండలంలోని పొలాస రైతువేదిక నందు ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ మరియులోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యంలో, మంగళవారం భారతీయ ఆయిల్ పామ్ పరిశోధన సంస్థ, పెదవేగి శాస్త్రవేత్త డాక్టర్ ఎం వి. ప్రసాద్ చే జిల్లాలోని ఎ ఈ ఓ లకు, సహకార సంఘాల సీఈఓ లకు ఆయిల్ పామ్ పంటపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90 శాతం సబ్సిడీ పై 20 రూ./ లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80 శాతం 100 శాతం సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/ సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామన్నారు.లక్ష్యం కేటాయించడం జరిగిందని, ఇట్టి లక్ష్యాన్ని త్వరిత గతిన సాధించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ మంత్రి ఆదేశాల మేరకు జిల్లాకు నిర్దేశించిన 3750 ఎకరాల లక్షాన్ని సాధించాలని, కొత్త రైతులను గుర్తించాలని సూచించారి.శాస్త్రవేత్త డాక్టర్ ఎంవి ప్రసాద్ ఆయి ల్ పామ్ పంట సాగు విధానం, దిగుబడి, సమగ్ర సస్యరక్షణ వివరాలు తెలిపారు ఈ కార్యక్రమం లో పెదవేగి శాస్త్రవేత్త డాక్టర్ ఎం వి ప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్, వ్యవసాయ అధికారి భాస్కర్, జగిత్యాల్ నియోజకవర్గ ఉద్యాన అధికారి కె.స్వాతి, లోహియా కంపెనీ ప్రతినిధులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులు, సహకార సంఘాల సిఈఓలు లు పాల్గొన్నారు.

# సిద్ధిపేట ఎమ్మెల్యే, తన్నీరు హరీశ్ రావును పరామర్శించిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నుమాజీ మంత్రి రాజేశం గౌడ్ మంగళవారం పరామర్శించారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర ప్రథమ ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ హరీశ్ రావు నివాసం కోకాపేట్‌కి వెళ్లి, సత్యనారాయణ రావు పార్థివ దేహానికి నివాళులర్పించి, హరీశ్ రావు కి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అలాగే మాజీ శాసనసభ్యులు మరియు మాజీ శాసనమండలి సభ్యుల సంఘం తరఫున కూడా సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు లింగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్ , జనరల్ సెక్రటరీ మరియు మాజీ మంత్రి శసుద్దాల దేవయ్య , ఖజాంచి , మాజీ మంత్రి అంజనేయులు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# సీనియర్ సిఆర్‌పి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

షెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాకు కేటాయించబడిన వరంగల్ సీనియర్ సిఆర్‌పి సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మండల, గ్రామ సమాఖ్యలకు అందించే ప్రత్యేక శిక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, మండల, గ్రామ సమాఖ్యలను బలోపేతం చేయడానికి సీనియర్ సిఆర్‌పిల ద్వారా ఆయా మండలాలలో సంస్థాగత నిర్మాణం, ఆదర్శవంతమైన సంస్థలుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఆయా మండలాల సెర్ప్ సిబ్బంది పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందివాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కాళిందని, అదనపు డిఆర్డిఓ బి.రవీందర్, డిపిఎం కే.రవి తదితరులున్నారు.

# మంథని వార్త

# రోడ్ల పైన పశువులను వదిలేస్తే రూ.10 వేల జరిమానా

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని రోడ్ల పైన పశువులను నిరక్ష్యంగా వదిలేసిన వారికి పదివేల రూపాయల జరిమానా విదించినట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని పురపాలక సంఘం పరిధిలోని పశువుల యజమానులు తమ పశువులను రోడ్ల పై వదిలి పెట్టడం వలన అనేక రకాల ప్రమాదములు జరుగుచున్నాయని ఆయన పేర్కొన్నారు.కావున మంథని పురపాలక సంఘం పరిధిలోని పశువుల యజమానులు నవంబర్ 1 శనివారం నుండి రోడ్ల పై ఉన్న పశువులను ఇంటి ఆవరణలో కట్టి వేసుకోవాలనీ తెలిపారు. లేని యెడల పశువుల యజమానులకు రూ.10 వేలు జరిమాన విధించి గోశాలకు తరలించ బడుతాయని ఆయన తెలిపారు.

# సీతంపేటలో పునరుజ్జీవ పంట ఉత్పత్తిపై శిక్షణ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో ఆర్ఎ ప్రాజెక్ట్‌లో భాగంగా పునరుజ్జీవ పంట ఉత్పత్తిపై నవ క్రాంతి ఎఫ్‌పిసిఎల్ ఆధ్వర్యంలో మంగళవారం రైతుల శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నవ క్రాంతి సంస్థ ప్రతినిధి ఎస్.రాజశేఖర్ పునరుజ్జీవన పంట ఉత్పత్తి అంశాలను వివరించారు. రైతులకు కవర్‌క్రాపింగ్, సంరక్షణ పద్ధతులు, పంట మార్పిడి, బహు పంటలు, అంతర పంటలు, శాశ్వత పంటలు, సహజ ఎరువులు, రసాయన ఎరువుల తగ్గింపు, సహజ పంట రక్షణ, క్రిమిసంహారక రసాయనాల తగ్గింపు, నీటి వినియోగ సామర్థ్యపు చర్యలు, మట్టి నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు వేప నూనె, పిపిఈ కిట్లు, పిఎస్‌బి, లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నవ క్రాంతి సంస్థ సిబ్బంది ఎన్.రాజశేఖర్, మధుకర్, రాజు, రైతులున్నారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రాజమల్లు ఇటీవల మరణించగా, ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మంగళవారం పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాండ్ర మల్లేష్, లక్కం ప్రభాకర్, మండల రవీందర్, మూగ రవీందర్, తోడేటి శశి కుమార్, దామ మదన్, నాంసాని సదయ్య, ఆకోజ్ అశోక్, బందెల మల్లయ్య, చొప్పరి రాజాలు, చొప్పరి రోషాలు, మారుపాక మధుకర్, బొజ్జ మహేష్, తుమ్మల శ్రీనివాస్, దొంగల కుమార్, యూత్ నాయకులు సాదా స్వామి తదితరులున్నారు.

## ఆత్మకూర్‌కు ఆర్టీసీ బస్ ట్రిప్‌లు పెంచాలని డీఎంకు వినతి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి నుండి ఆత్మకూర్ వెళ్లే మార్గంలో వెల్లుల్ల,జగ్గసాగర్, రామలచ్చక్కపేట,ఆత్మనగర్, ఆత్మకూర్ గ్రామ ప్రజల విన్నపం మేరకు ఆర్టీసీ బస్ ట్రిప్ ల సంఖ్య పెంచాలని ఆత్మకూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆర్టీసీ డీఎం దేవరాజ్‌కు పట్టణంలో ఆర్టీసీ డిపోలో మంగళవారం వినతిపత్రం అందజేశారు.మెట్ పల్లి నుండి ఆత్మకూర్ కు ఆర్టీసీ బస్సు కేవలం 4 ట్రిప్ లు మాత్రమే నడపడం జరుగుతుందని,ఆయా గ్రామాల ప్రజల రవాణా ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని కనీసం 10 ట్రిప్ లు నడపాలని కోరినట్లు తెలిపారు.అలాగే ప్రతి సోమవారం వేములవాడ రాజన్న దర్శించుకోవడం కోసం మెట్ పల్లి నుండి వయా ఆత్మకూర్ ద్వారా కథలాపూర్ మండలం మీదుగా స్పెషల్ బస్సు నడపాలని కోరినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేసిరెడ్డి నవీన్ రెడ్డి,చౌటుపల్లి అంజయ్య,చిట్యాల రాజార్నా,దుద్దుల తిరుపతి,కాటిపెల్లి రాజారెడ్డి,కసాడి తిరుపతి,లక్కం రాజు,లక్కం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డు మైసమ్మ బోనాల పండుగ సమావేశం

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని టాక్సీ జీప్ యూనియన్ సభ్యులు అంతా కలిసి రోడ్డు మైసమ్మ బోనాల పండుగకు సంబంధించి సమావేశం నిర్వహించుకున్నారు. ఇటీవల టాక్సీ జీప్ యూనియన్ సభ్యులు అంతా కలిసి రోడ్డు మైసమ్మ తల్లి మందిరాన్ని నిర్మించి పూజా ఘనంగా నిర్వహించారు. రోడ్డు మైసమ్మ పూజా కార్యక్రమాల అనంతరం బోనాల పండుగ ఘనంగా నిర్వహించుకోవాలని సభ్యులంతా కలిసి నిర్ణయించుకొని ఏర్పాట్లకు సమావేశం నిర్వహించుకున్నారు. సమావేశంలో మండలానికి చెందిన టాక్సీ యూనియన్ సభ్యులు అందరూ పాల్గొని రోడ్డు మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో నిర్విరామంగా కృషిచేసిన యూనియన్ సభ్యులందరినీ ఒకరికి ఒకరు ఘనంగా సన్మానించుకున్నారు.

## దళితుల ఆత్మ గౌరవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

ప్రభాతవార్త కొనరావుపేట:

దళితుల ఆత్మగౌరవ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి కోరారు. కోనరావుపేట మండల కేంద్రంలో మంగళవారం సుప్రీంకోర్టున్యాయమూర్తి సిజెఐబిఆర్ గవాయి పై జరిగిన ఘటనను నిరసిస్తూహైదరాబాదులో నిర్వహించే దళితుల ఆత్మ గౌరవ ర్యాలీ పోస్టర్నుఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్‌లో నవంబర్ 1న నిర్వహించే దళితుల ఆత్మగౌరవరాలిని దళితులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బుర్ర శంకర్ కణం రాజు కన్నం దేవయ్య ఉన్నారు.



## వైభవంగా గోదావరి నదికి హారతి

ధర్మపురి ప్రభాతవార్త:





కార్తీక మాసం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం గోదావరి నదికి ఏడవ రోజు హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.సాయంత్రం వేళలో దేవస్థానం నుండి అర్చకులు ,అధికారులు, పాలకమండలి సభ్యులు,శారద మండలి సభ్యులు మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు వెళ్లారు.అనంతరం గోదావరి తీరాన అర్చకులు గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి గోదావరి నదిలో దీపాలను వదిలారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు గుడ్ల రవీందర్, రాపర్తి సాయికిరణ్, దేవస్థానం అధికారులు,స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి నిరంతర పోరాటం

### -గల్ఫ్ జేఏసి కీలక నిర్ణయం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గల్ఫ్ కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తామని జేఏసి రాష్ట్ర అధ్యక్షులు గుగ్గిళ్ల రవి గౌడ్ అన్నారు గల్ఫ్ జేఏసి జగిత్యాల జిల్లా కేంద్రంలో కోర్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు, ఎన్నో ఏళ్లుగా తెలంగాణ గల్ఫ్ కార్మికులు అటు గల్ఫ్ దేశాల్లో, ఇటు స్వరాష్ట్రంలో ఎదురుకుంటున్న అనేక సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికి పరిష్కరించడంలో విఫలమయ్యాయి అని గల్ఫ్ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు గుగ్గిళ్ల రవి గౌడ్ అసహనం వ్యక్తం చేశాడు.కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకువస్తున్న విదేశాల్లో ఉండి తిరిగి వచ్చిన కార్మికులకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలని జేయసి ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల డిమాండ్ చేస్తూ, తమ భవిష్యత్ కార్యాచరణను త్వరలో విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్.ప్రవాస మిత్రా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైండ్ల రాజిరెడ్డి,భూత్కూరి కాంత జేఏసీ కార్యదర్శి,తోట ధర్మేందర్ జీయేసి సిరిసిల్ల కార్యదర్శి, సీలవేరు శ్రీనివాస్,దామోదర్, జేయేసీ నాయకులు చిలకూరి శ్రీనివాస్,మోహన్ రెడ్డి ,గల్ఫ్ జేఏసీ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## వెనుగుమట్లలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తెలుగుమట్ల పశువైద్యాధికారి డాక్టర్ తిరుపతి గౌడ ఆధ్వర్యంలో గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. 670 పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు డాక్టర్ తిరుపతి గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వలన పశువులలో నోరు మరియు కాళ్లలో గాయాలవడం పాల ఉత్పత్తి తగ్గడం బలహీనత కొన్నిసార్లు మరణం వంటి ప్రమాదర అవకాశాలు కలిగిస్తుందని అన్నారు. పశువులలో రోగనిరోధక శక్తి పెంచటానికి వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి రైతులను ఆర్థిక నష్టాలను తగ్గించడం కోసం గాలి కుంటి వ్యాధి టీకా వేయించడం అత్యంత అవసరం అని రైతులకు సూచించారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి టీకా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెనుగుమట్ల పశువైద్యాధికారి డాక్టర్ కె. తిరుపతి గౌడ్,సహాయక సిబ్బంది ప్రశాంత్ ఎల్ ఎస్ ఏ మనోజ్, అజీజ్ గోపాలమిత్రలు శ్రీకాంత్, నరహరి రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి అండగా...

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని వెనుగుమట్ల గ్రామానికి చెందిన ఓడ్నాల వినిత వివాహానికి అండగా మేమున్నాం అంటూ ముందుకు వచ్చి దాతలు తమ సహకారం అందిస్తున్నారు. వెనుగుమట్ల గ్రామానికి చెందిన వినీతకు చిన్నతనంలోనే తల్లిదండ్రులు మృతిచెందగా నానమ్మ అన్ని తానై పెంచి పెద్ద చేసింది ఈనెల 30వ తేదీన వెనుగుమట్లలోని వెంకటేశ్వర స్వామి ఆల్నయ ఆవరణలో వివాహం జరగనుండగా దాతలు ఆర్థిక సహాయం అందించాలని గ్రామానికి చెందిన యువకులు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. స్పందించిన దాతలు సహక్నార అందిస్తున్నారు.వెనుగుమట్ల కు చెందిన గడ్డం రాజు రెడ్డి 15 వేలు విలువ గల రెండు అభరణాలను అందజేశారు.ఎన్ ఆర్ ఐ కందుకూరి షణ్ముఖ సాయి పుస్తె మట్టెలు, పెళ్లి చీర,ఇతర సామాగ్రి అందజేశారు. గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన మార్కండేయ స్వచ్ఛంద సంస్థ వారు 25 కేజీల బియ్యం అందజేశారు.దాతలు స్పందించి సహాయం అందించాలని కోరారు. 8367473010 ఫోన్ పే వోడ్నాల స్వామి.వివాహానికి అండగా నిలుస్తున్న దాతలకు వినీత, నానమ్మ లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:

వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆదేశించారు. మంగళవారం మండలంలోని కొలనూరు గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న వైద్య



సేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పీ ప్రదీప్, ఏఎన్ఎం లు తిరుమల,అశ్విని,ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# జలదిగ్బంధంలో గ్రామదేవతలు..

- నెలరోజులకుపైగా నీటిలోనే ఆలయాలు, తాటి,ఈత వనాలు
- ఆలయాలపై సింగరేణి నిరక్ష్య ధోరణి

రామగిరి ప్రభాతవార్త:





రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలోని దేవాలయాల పట్ల సింగరేణి నిరక్ష ్యంగా వ్యవహరిస్తుంది. సుమారు నెలరోజులకు పైగా ఎల్లమ్మ, పెద్దమ్మ తల్లి, పోచమ్మ దేవాలయాలు నీటిలోనే ఉంటున్నాయి. ఇన్నిరోజులు గడుస్తున్న సింగరేణి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఓసీ2 బ్యాక్ వాటర్, కాలువల ద్వారా వచ్చే నీరు గతంలో కందకాల ద్వారా బయటికి పంపేవారు. అయితే కొన్ని నెలల క్రితం నుండి నీరు పోకుండా అడ్డుకట్ట వేసి మోటర్ల ద్వారా వేరే ప్రాంతానికి తరలిస్తున్నారు. అనుకున్న స్థాయిలో నీటి తరలింపు జరగకపోవడం, నీటి ప్రవాహం ఎక్కువ అవ్వడంతో నీరు నిలిచిపోయి దేవాలయాల చుట్టూ చేరాయి. గతనెల భారీ వర్షాలకు వరదనీరు ఎక్కువై కట్ట తెగిపోయి ఓసీ2 లోని కార్యాలయాలు కూడా మునిగిపోయిన సంగతి తెలిసిందే. కాలువ నీరు, వరదనీటిని పూర్తి స్థాయిలో మళ్లింపు చేపట్టకుండా అలాగే వదిలేయడంతో నీరంతా మంథని పెద్దపల్లి ప్రధాని రహదారికి ఆనుకుని ఉన్న దేవాలయాల చుట్టూ పేరుకుపోయాయి. ఆ నీరు వెళ్లే అవకాశం లేకపోవడంతో గుడి చుట్టూ అలాగే ఉన్నాయి.నెల రోజులకు పైగా రోజులుగా గుడి చుట్టూ నీరు ఉండడం, వేరే దారి లేకపోవడంతో గుడి పిల్లర్లు కుంగిపోయే అవకాశం లేకపోలేదు. అంతేకాకుండా భక్తులు దర్శనం చేసుకోవడం సైతం ఇబ్బంది గా మారింది. దీంతోపాటు అక్కడే ఉన్నటువంటి తాటి,ఈత వనాలు మునిగిపోవడంతో ఎన్నో ఏళ్లుగా కళ్ళు గీసుకుంటూ జీవనోపాధి పొందే గౌడన్న లకు బతుకుదెరువు కష్టంగా మారింది.ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి శాశ్వతంగా నీటి మళ్లింపు చేపట్టి నీటిని తొలగించాలని గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు.

## దేశ నిర్మాణం దిశగా యువ స్ఫూర్తిని నింపనున్న సర్దార్ 150 యూనిటీ మార్చ్

### నిజామాబాద్ ఎంపీధర్మపురి అరవింద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




దేశ నిర్మాణ దిశగా యువత ముందుకు సాగాలని నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.సర్దార్ 150 యూనిటీ మార్చ్‌లో చురుకుగా పాలుపంచుకోవాల్సిందిగా యువతకు, విద్యార్థులకు, ప్రజా ప్రతినిధులకు, తెలంగాణ పౌరులకు ధర్మపురి అరవింద్ మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్150 యూనిటీ మార్చ్‌ను మేరా యువ భారత్ (మై భారత్) పోర్టల్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.స్థానిక నిజామాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగిత్యాల జిల్లాకు సంబంధించి మంగళవారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ధర్మపురి అరవింద్ పార్లమెంట్ సభ్యులు ప్రసంగించారు. నిస్వార్థ సేవ, ఏకత, దేశ నిర్మాణం వంటి ఆదర్శ భావనలకు సర్దార్ పటేల్ మార్గదర్శకత్వం వహించారనీ, ఈ భావనలకు ప్రతీకగా జాతీయ స్థాయిలో చేపట్టే కార్యక్రమాల్లో యువత ముందువరుసలో నిలవాలనీ ధర్మపురి అరవింద్ విజ్ఞప్తి చేశారు.ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ విలీనం కావడంలో సర్దార్ పటేల్ చరిత్రాత్మకమైన పాత్రను పోషించారని ధర్మపురి అరవింద్ ముఖ్యంగా ప్రస్తావించారు. "ఆయన దార్శనికతతో, దృఢసంకల్పంతో పూనుకోకపోతే భారత్‌లో హైదరాబాద్ విలీనం సాధ్యమయ్యేదే కాదు" అని మంత్రి స్పష్టం చేశారు.సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జీవితం, నాయకత్వం అందించిన స్ఫూర్తితో జాతీయ సమగ్రత, ఏకత, యువజన భాగస్వామ్యం వంటి ఆదర్శభావనలను ఒక ఉత్సవంగా జరుపుకొనే కార్యక్రమమే సర్దార్150 యూనిటీ మార్చ్ అని పార్లమెంట్ సభ్యులు అభివర్ణించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీ ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా నిజామాబాద్ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మేరా యువభారత్ జగిత్యాల్ జిల్లా ప్రోగ్రాం అధికారి బి. రవీందర్ తదితరులు యువజన సంఘాల ప్రతి నిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .ఈ దార్శనికతలో ఓ విడదీయరాని భాగమే సర్దార్150 యూనిటీ మార్చ్‌లు. ఇవి 'ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్' ఆదర్శ భావనలను యువజనులు తమ దైనందిన జీవనంలో పాటించేలా వారిలో ప్రేరణను కలిగిస్తాయి.

## పట్టణాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**-జగిత్యాల మున్సిపాలిటికి రూ. 62.50 కోట్ల నిధులు**
**-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పట్టణల అభివృద్ధి ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని జగిత్యాల మున్సిపాలిటీకి 62.50 కోట్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ2023లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నిలిచిపోయిన డబుల్ బెడ్ రూం ఇండ్ల అభివృద్ధి పనుల కోసం వినతి పత్రం అందజేశాను అన్నారు అదే రోజు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ చివరి వారంలో రూ. 32 కోట్ల నిధులు మంజూరు కావడంతో కరెంట్, డ్రైనేజీ వివిధ అభివృద్ధి పనులు చేపట్టాం అన్నారు.అమృత్ స్కీమ్ లో మంచి నీటి సరఫరా కార్యక్రమం చేపట్టాం అన్నారు.నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ జగిత్యాల లో విలీనం చేశాం అన్నారు.గతంలో నేడు నిరంతరం జగిత్యాల అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపిస్తున్నాం అన్నారు.దీపావళి సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి అభివృద్ధికి నిధులు కోరాము అన్నారు.రూ. 62 కోట్ల పైన నిధులు మంజూరు చేశారు. 8 ప్యాకేజీ లలో ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగింది అన్నారు. అర్బన్ హౌసింగ్ కాలనీ కోసం రూ. 20 కోట్లు నిధులకు ప్రపోజల్స్ పంపడం జరిగింది అన్నారు జగి త్యాల పట్టణానికి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక నిధులు మంజూరు చేయటం ఆనంద దాయకం అన్నారు జగిత్యాల పట్టణం జిల్లా కు గుండెకాయ వంటిది. ముఖ్యమంత్రికి జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కుదింపుకు గురైన జగిత్యాల విస్తీర్ణం పెరిగేలా ధరూర్, తిప్పన్నపెట్, లింగం పెట్, హస్నాబాద్ మోతే, టిఆర్ నగర్, నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనిల్లోని శివారు ప్రాంతాలను సర్వే నంబర్ లను కలపడం వల్ల ప్రభుత్వ స్థలం కూడా పెరిగింది అన్నారు రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించి, భవిష్యత్ తరాలకు అనుగుణంగా విస్తరిస్తాం అన్నారు. ఈ సమావేశంలోమాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు బాలే శంకర్, డిష్ జగన్, కుసరి అనిల్, చెట్పల్లి సుధాకర్. గుర్రం రాము, చందా పృథ్వీ, పిట్ట ధర్మరాజు, జంబర్తి రాజ్ కుమార్, శ్రీనివాస్, అహమ్మద్, పెద్దింటి రాజు ఆరుముల్ల పవన్, ప్రబాత్ సింగ్ ఠాగూర్, పోతునుక మహేష్, రంగు మహేష్, యంఎ ఆరిఫ్, ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పంట పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-ధాన్యం, పత్తి కొనుగోలుపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



నాణ్యమైన పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఏ ప్రాంతంలో ఎప్పుడు వరి కోతల జరుగుతాయో షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా వరి కోతలు చేయవద్దని రైతులకు సూచించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ధాన్యం తేమ శాతం రాగానే 24 గంటలలో మిల్లులకు తరలించాలని, 48 గంటలో రైతులకు డబ్బులు జమ చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 సిసిఐ కేంద్రాలను ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు. పత్తి రైతులు తేమ శాతం రాగానే కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసి మద్దతు ధరకు పత్తి పంట విక్రయించాలని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ పై పత్తి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 27 నుండి వచ్చే నెల రెండు వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం అధికారులతో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవల్లో నిజాయితీ పెంపొందించాలని అన్నారు. ప్రజా సేవలో పారదర్శకత, బాధ్యత చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి ఉద్యోగికి పనిలో జవాబుదారీతనం ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14432, లోగోకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్య క్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ ్మ కిరణ్,విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఎం.శ్రీనివాసరావు,ఆర్డీవో మహేశ్వర్, జెడ్పీ సీఈవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్‌లో వినతి పత్రం ఇచ్చిన ప్రథమ చికిత్స వైద్యులు

**మల్యాల, ప్రభాతవార్త:**గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ప్రథమ చికిత్స వైద్య సేవలు అందిస్తున్న ఆర్ ఎం పి,పి ఎం పి,ప్రథమ చికిత్స వైద్యులపై ఇటీవల టీజీఎంసి సభ్యులు దాడులు చేయడాన్ని ఆపాలని, ప్రథమ చికిత్స వైద్యులకు ప్రభుత్వం ఆధీనంలో శిక్షణ అందించి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్ లోని సీఎం క్యాంప్ ఆఫీస్ ప్రజా భవన్ ఇంచార్జీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డికి ప్రథమ చికిత్స వైద్యుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద వేణుగోపాల్ గౌడ్, సంఘం జిల్లా నాయకులు కొమ్ము గణేష్ లు మంగళవారం వినతి పత్రం అంద చేశారు, ఈ సందర్భంగా ప్రథమ చికిత్స వైద్యులు ఎదుర్కొంటున్న పరిస్థితిని వివరించగా మెడికల్ అండ్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీకి తక్షణ చర్యలకు లెటర్ ఎంటర్ చేసి పంపించడం జరిగిందని వారు తెలిపారు, అంతేకాకుండా గ్రామీణ పేద ప్రజలకు అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స వైద్య సేవలు అందించడాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్తానని డాక్టర్ చిన్నారెడ్డి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు